జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 03 | జూన్ | 2025 | పేజీలు: 31

## రాష్ట్ర అవతరణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

2







ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చడమే

# ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర అవతరణ వేడుకలలో
శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 02(ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని కృషి చేస్తుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా ..మిగతా 2లో

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ

# వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ
సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







**సంగారెడ్డి, జూన్2 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి ..మిగతా 2లో



## దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇండ్ల పథకం

### జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్02:** దేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక గొప్ప పథకమని, ఇతర ఏ రాష్ట్రంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇచ్చే పథకం లేదని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు ..మిగతా 21లో

జిల్లాలో 3 లక్షల 850 మెట్రిక్ టన్నులు

## ధాన్యం కొనుగోలు

65,716 రైతులకుగాను 599 కోట్లు
రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
350 సెంటర్లలో కొనుగోలు పూర్తి
ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి
చివరి దశలో ధాన్యం కొనుగోలు
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం, జూన్2(ప్రజాజ్యోతి):** జిల్లాలో 03 లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 65,716 మంది రైతులకు577 కోట్ల రూపాయలు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ..మిగతా 2లో



నాణ్యమైన విత్తనాలనే ప్రభుత్వం

## సరఫరా చేస్తుంది

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
నూతన వంగడాలతో అధిక దిగుబడులు
షాద్ నగర్ నియోజకవర్గంలో 361 మంది రైతులకు విత్తనాల పంపిణీ
కేఎన్ఎం 1638 వరి విత్తనాల పంపిణీ
ఖరీఫ్ జొన్న పంట కోసం విత్తనాలు సిద్ధం
ఇప్పటికే 80 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్టు వెల్లడి

2

## రాష్ట్ర అవతరణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి**



**సంగారెడ్డి , జూన్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ ప్రాంగణం లో అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్లో నూ, జిల్లా పరిషత్ కార్యాలయంలో నూ, జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మన సంగారెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు ప్రజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు. వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి జిల్లా అధికారులు, సిబ్బంది.

## జిల్లాలో 3 లక్షల 850 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందు లకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఇప్పటివరకు మూడు లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసుకుంటూ 65,716 మంది రైతులకు గాను 599 కోట్లు రైతులు ఖాతాల్లో జమచేసి ఆర్థిక లాభం చేకూర్చామని తెలిపారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు పూర్తి కావస్తుందని తెలిపారు కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఆ మోసిన్,ఆర్ ఐ ప్రభాకర్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో

# లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్ఠాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంతో పాటు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందిని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం



అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని, మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయలకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసింది, మన జిల్లాలో ఇప్పటి వరకు 20 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటిగా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా ఉచితంగా ప్రయాణించడం ద్వారా కోట్లాది రూపాయలు ఆదా చేయగలుగుతున్నారని ఆయన అన్నారు. మన జిల్లాలో ఉచిత ప్రయాణం ద్వారా 3 కోట్ల 19 లక్షల రూపాయలను మహిళలు ఆదా చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

**రూ.500ల కే గ్యాస్ సిలిండర్:**

మహాలక్ష్మి పథకం కింద గృహిణులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతోంది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. మన జిల్లాలో 1 లక్ష 19 వేల 735 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు.

**200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు:**

గృహజ్యోతి పథకం కింద రాష్ట్రంలోని నిరుపేదలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఈ పథకం కింద రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని, ఈ పథకానికి సబ్సిడీ కింద 2024 మార్చి నుంచి ఏప్రిల్ 2025 వరకూ ప్రభుత్వం 2 వేల 115 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. మన జిల్లాలో 9 కోట్ల 8 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల నిర్వహించిన ప్రదర్శన స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ నివాళు లర్పించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావు, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే ప్రభుత్వం సరఫరా చేస్తుంది

**నందిగామ, జూన్ 02(ప్రజాజ్యోతి):** రైతులకు అధిక దిగుబడులను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వరి, జొన్న విత్తనాలను పంపిణీ చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గానికి సంబంధించిన విత్తనాలను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. షాద్ నగర్ వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడి నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు వరి జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం 361 మందికి 10 కిలోల చొప్పున వరి జొన్న విత్తనాలను పంపిణీ చేయబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం 114 రెవిన్యూ గ్రామాలలో విత్తనాలను పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. వరి రైతులు 305 మంది, అదేవిధంగా జొన్న రైతులు 56 మందికి ఈ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రం ద్వారా నూతన వంగడాలను కనుగొని రైతులకు అధిక దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు.

**ఇంకా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..**

షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంకా అత్యధిక స్థాయిలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 80 వేల క్వింటాళ్ల వరిని కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇంకా వరి ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఆశ్రయించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వారికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎడి నిశాంత్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, జితేందర్ రెడ్డి, షకీబ్, గంగమోని సత్తయ్య, లింగారెడ్డిగూడెం అశోక్, నియోజకవర్గంలోని మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు., ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**పేదోడికి గూడు సమకూర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ :ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడికి గూడు సమకూర్చాలని దృఢ సంకల్పంతో మొదలుపెట్టిన కార్యక్రమమే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలోని 1,10 వార్డులలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, తాసిల్దార్ రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది.

అనంతరం 1,10 వార్డులలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాలను ఎమ్మెల్యే వాగిరి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీలో ఒక్క వార్డుకి 12 నుంచి 17 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని మొత్తం మున్సిపాలిటీకి 250 ఇండ్లను మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తి సబ్సిడీతో పేదోడు 5 లక్షల రూపాయలతో వారికున్న 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్లలో నిన్ను నిర్మించుకునేందుకు మక్తల్ నియోజకవర్గానికి దాదాపు 175 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈరోజు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆశ చూపించి నిరుపేదల గొంతులను చిదిమేసి ఆడుకున్నారని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఆశ చూపించడం కాదు పేదోడి కలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తూ ఈరోజు మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కానీ పంపిణీ చేయడంలో కానీ 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు పైసలు కూడా లబ్ధిదారులు ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడికి గాని,మధ్య దళారులకి గాని ఇవ్వాల్సిన అవసరం లేదని ఇది పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని, ఇప్పటి వరకు పేదలకు ఇళ్లను ఇచ్చింది ఏ పార్టీ అయినా ఉంది అంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ అని,అప్పటికైనా ఇప్పటికైనా పేదోడికి అండదండగా ఉండే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు,వార్డు ఆఫీసర్లు, 1,10 వార్డుల సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు

**రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్02:ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుండి రైతులకు పంపిణీ చేయనున్న విత్తనాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ డి. ఏ.ఓ. జాన్ సుధాకర్, బాల దినకర్ పరమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మహమ్మదాబాద్, గండీడ్, జూన్ 2 ప్రజా జ్యోతి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మహమ్మదాబాద్, గండీడ్, మండల కార్యాలయాలలో ఘనంగా నిర్వహించిన తాసిల్దార్లు, మహమ్మదాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించిన తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, గండీడ్ మండల తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించిన మల్లికార్జున రావు, మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాని ఆవిష్కరించిన ఎస్సై శేఖర్ రెడ్డి, గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో ఆత్మబలిదానాలు,ఎందరో అమరు అమరులయ్యారని వీరందరి పోరాట ఫలితమే నేడు ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్లు, శేఖర్ , మాధవి , ఆర్ ఐ అహమ్మద్, సర్వేర్ గోపాల్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా రహీం ,చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు,

# ముగిసిన భూసేకరణ పునరావాస పునరుపాది కల్పన సమీక్షా సమావేశం







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్02:నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో సోమవారం భూ సేకరణ పునరావాస పునరుపాది కల్పన పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి రెవెన్యూ అధికారులు ఇటీవలే నిర్వహించిన గ్రామ సభలు, భూసేకరణ సర్వే పై ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో కలెక్టర్ ఆధ్వర్యంలో పునరావాస పునరుపాది కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో కమిటీ ఆమోదించిన నివేదికను ఆర్ అండ్ ఆర్ కమిషనర్ హైదరాబాద్ కు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శ%గ్వర్, ఆర్డీఓ రామచంద్రనాయక్, సెక్షన్ అధికారి శ్రీధర్ సభ్యులు రవికుమార్, సతీష్ కుమార్, కోళ్ల కిష్టమ్మ, శివ, నారాయణపేట,మక్తల్ , ఉట్కూర్, దామరగిద్ద తహసిల్దారులు పాల్గొన్నారు.

## మద్దూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్02:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మద్దూర్ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మద్దూర్ ఎంపీడీవో కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మద్దూర్ వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేష్ గౌడు ఎంపీడీవో నరసింహారెడ్డి, ఆర్ఐలు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు వరి,కంది విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి (ఆర్ఎన్ఆర్ 15048) వరి, (ఐసిపిఎల్ 87119 ఆశారకం) కంది నాణ్యమైన విత్తనాలను మండల పరిధిలో ఎంపిక చేసినటువంటి రైతులకు పంపిణీ చేశారు.

అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతం దేనికి అనుగుణంగా ఉంటుందన్న దానిపై రైతులు రైతు సంఘాల నాయకులు అధికారులు సమీక్ష నిర్వహించి ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండ ఉండేందుకు వ్యవసాయ పరికరాలతో మొదలుకొని ఎరువులు విత్తనాల పంపిణీలో ఆలస్యం చేయకుండా ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రాంతానికి ఏవి అవసరమన్న దానిపై వ్యవసాయ అధికారులు పూర్తి వివరాలు తెలియజేస్తే ప్రభుత్వంతో కొట్లాడైనా సరే రైతులకు ప్రభుత్వం నుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందేలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిది (ప్రజాజ్యోతి జూన్02: నారాయణపేట జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిపిఆర్ఓ రషీద్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు నారాయణ రెడ్డి, నక్క శ్రీను, గణప రఘు, గద్వాల సంజీవ్ కుమార్, హనుమంతు, ఆనంద్ గౌడ్,రాజేష్ కుమార్, సులిగేం సురేష్ కుమార్, నరేందర్, లక్ష్మణ్, యాదగిర్ ప్రవీణ్ కుమార్, జాజాపూర్ సంతోష్, విక్రమ్, మహ్మద్ తఖీ, నరసింహ, బాలరాజ్, మాస్ శంకర్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్02: నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీమతి అలివేలుమంగా వయసు 46 సంవత్సరాలు ఈమె దామరగిద్ద ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తుంది ఈమె నిన్న అనగా తేది:01.06.2025 నా సాయంత్రం అందాగా నాలుగు గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఇంటిలో ఉన్నటువంటి గదిలో పడి ఉండగా ఆమె భర్త వెంకటేశ్వరరావు మరియు ఇతరుల సహాయంతో ఆమెను నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినారు.ఇట్టి విషయాన్ని ఆమె భర్త ఆమె తరుపు బంధువులకు తెలియజేయగా ఈరోజు మృతురాలి అన్న అయినా మడుగు రమణ తన చెల్లెలి మరణం విషయంలో అనుమానం ఉన్నదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## తెలంగాణ జాతీయ జెండాను ఆవిష్కరించిన పూడూరు గ్రామ బిఆర్ ఎస్ నాయకులు



గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 02: గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పూడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపడం జరిగింది.తెలంగాణ రాష్ట్రము ఏర్పడడానికి గల కారణం కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోయినారు ఆ విధంగా ప్రాణ బలిదానం చేయడంతోనే మనకు మన తెలంగాణ రాష్ట్ర ఏర్పడడం జరిగింది. ఏఆర్ సేవా సమితి వారు మాట్లాడుతూ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఆర్ సేవా సమితి టీం,ఏ ఆర్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయుక్షులు అశోక్, సెక్రటరీ ధారాషింగ్, బుచ్చన్న,కుమార్,రవి, అంజి,నరసింహులు, వెంకట్,తదితరులు పాలుగొన్నారు.

# కవిత బీజేపీ వదిలిన బాణం

### అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికే బిజెపిలోకి

### మధు యాష్కీ గౌడ్




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో చిట్ చాట్ లో మధుయాష్కి గౌడ్ వ్యాఖ్యలు చేశారు. కవిత లేడీ మాఫియా డాన్ అని , కవిత బీజేపీ వదిలిన బాణం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత చేయని దందా , స్కాం లేదని విమర్శించారు.

బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. కవిత అనేక స్కాములు చేసిందని.. జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి ఉందన్నారు. జాగృతి సంస్థ అవినీతి సంస్థ అని ఆ సంస్థ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా స్కిల్ డెవలప్ చేస్తామని 800 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుండి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. కేసీఆర్ కవితకి పిత, తెలంగాణకి పిశాచి అని ఎద్దేవా చేశారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు.

అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందన్నారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ది పొందుతుందని... తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని... కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని... స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు.

కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని... తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు. తనని ముఖ్యమంత్రిని చేస్తే పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని సోనియాకి చెప్పాడని గుర్తు చేశారు. చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదని ప్రశ్నించారు. అమెరికా, దుబాయ్ లలో కేటీఆర్, కవితలకి పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఇన్వెస్ట్మెంట్ చూసుకోవడానికే కేటీఆర్ విదేశాలకు వెళ్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ గారు తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ మోహంజాహీ మార్కెట్లో గులాబీ పూలు అమ్ముకునే వాళ్ళని అన్నారు. తెలంగాణ రాకపోతే కవిత ఏపీలో బ్యూటీ పార్లర్ పెట్టుకునేదని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కేసీఆర్ జెండా కూడా ఎగరేయలేదని విమర్శించారు.

లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామి అని... లిక్కర్ స్కాం చర్చలు జరిగింది ప్రగతి భవన్ లోనే అని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు.

## జర్నలిస్ట్ పిల్లలకు రాయితీ తో కూడిన విద్య ను అందించాలి

### ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్ కరెస్పాండంట్ లకు ఉత్తర్వులు జారీ చేసిన డి ఈ ఓ ప్రవీణ్ కుమార్



మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాల లో ఒకరికి ఉచితం మరొకరికి 50 శాతం రాయితీ ఇవ్వాలని మే 26న మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో డి ఈ ఓ ను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన డి ఈ ఓ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రైవేట్ పాఠశాలలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తో సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ పిల్లలకు రాయితీ తో కూడిన ఫీజు ఇవ్వాలని ఆదేశాలిస్తామని స్పష్టం చేశారు. అన్ని పాఠశాలలు ఈ ఆదేశాలు పాటించాలన్నారు. ఇందుకు కు ప్రెస్ క్లబ్ కార్యవర్గం ధన్యవాదములు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారీ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ విన్నపం మేరకు డి ఈ ఓ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. అన్ని పాఠశాలలు ఫీ రాయితీ ఇవ్వాలని కోరారు.. డి ఈ ఓ జారీ చేసిన ఉత్తర్వు కాపీతో పాటు తమ పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నారో ఆ వివరాలు, అక్రిడిటేషన్ నెంబర్ వంటి వివరాలతో డి ఈ ఓ కార్యాలయం నుంచి మరో లెటర్ తీసుకుని సంబంధిత పాఠశాలలో సబ్మిట్ చేయాలన్నారు. ప్రైవేట్ కాలేజీ లలోనూ జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని డి ఐ ఈ ఓ ను సైతం కలుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతకాయల వెంకటేష్, జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్, ఈ సి సభ్యులు రవికుమార్, రమణ, రామకొండ, సీనియర్ జర్నలిస్ట్ లు జమాల్ పూర్ నాగరాజు, బందగీ గోపి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

### పూజలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డిసిసిబి అధ్యక్షులు



వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): వనపర్తి మండలం పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో సోమవారం నిర్వహించిన గ్రామ దేవతల ఉత్సవాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలంగాణ ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొదటగా పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కడుకుంట్ల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మతల్లికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసిన ఎమ్మెల్యే గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో
# డాక్టర్లు లేకపోవడంతో గర్భిణీస్త్రీకి నర్స్, ఏఎన్ఎం ప్రసవం

**వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయింది**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు..

డాక్టర్లు లేకపోవడంతో గర్భిణీస్త్రీకి నర్స్, ఏఎన్ఎం ప్రసవం చేశారని..

వైద్యం వికటించడంతో తల్లి పుట్టిన శిశు మృతి చెందడం బాధాకరమైన విషయం అని అన్నారు.

బాలానగర్ ప్రాథమిక వైద్యశాలలో బాధితురాలు కుటుంబ సభ్యులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి బిడ్డ చనిపోయారంటూ కుటుంబ సభ్యుల ఆవేదన చెందారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 90 డెలివరీలు చేసేవారు అని

డెలివరీ అయిన తల్లికి కెసిఆర్ కిట్ అందిస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించారని తెలిపారు.

కూకట్ పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రులు చిన్నగా ఉండటం వల్ల పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించాం అని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కె.పి.హెచ్.బి కాలనీలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశామని, 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశామని అన్నారు. టెండర్ల ప్రక్రియ ముగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు గుర్తు చేశారు.

బాలానగర్, కె.పి.హెచ్.బి కాలనీలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపట్టాలని పలుమార్లు కలెక్టర్ ని కోరినా పట్టించుకోలేదు అని అన్నారు. సరి అయిన వైద్య సదుపాయాలు, డాక్టర్లు లేక కలెక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లిబిడ్డ చనిపోయారు అని అన్నారు.

తల్లి బిడ్డ చావుకు కారణంగా కలెక్టర్ బాధ్యత వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

చనిపోయిన కుటుంబ సభ్యులకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**కల్వకుర్తి,జూన్ 2 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ, పిబిఎస్ కో మేనేజ్మెంట్ వృద్ధాశ్రమంలో 12వ తెలంగాణ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పి.వెంకటయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. వృద్ధులకు పండ్లు, దుస్తులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు వెంకటయ్య మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ పద్మ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పరమేష్ ,సిబ్బంది, వృద్ధులు ఉన్నారు.

# తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ గా నియమితులైన లాల్కోట మహేష్ గౌడ్



**కల్వకుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి మీటింగ్లో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ గా ఎన్నికైనటువంటి కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామానికీ చెందిన లాల్కోట మహేష్ గౌడ్ కు నియామక పత్రాన్ని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యకులు గంధం రాములన్న సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు డా.టంకరి శివప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు మహేష్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉన్నారు.

# నేటి నుండి అన్ని గ్రామపంచాయతీలో భూభారతి రెవెన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** జూన్ 3వ తేదీ నుంచి వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల గ్రామపంచాయతిల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రతి మండలం నుండి రెండు బృందాలను ఏర్పాటి చేసుకోవడం జరిగిందని, ఉదయం 9.00 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక్కో బృందం ఒక్కో గ్రామ పంచాయతీలో పర్యటించి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 20 వరకు ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెదాలను కోరారు. రెవెన్యూ సదస్సు తమ గ్రామంలో ఏ రోజు నిర్వహిస్తారో తెలుసుకొని భూ సమస్యలు ఉన్న ప్రజలు నిర్ణిత ప్రొఫార్మలో తమ సమస్యలను దరఖాస్తు చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో
# అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది

**రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**శంషాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూన్ 02 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సేవలు ఎవరు మరువలేనన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రసం సాధించడంలో కీలక భూమిక పోషించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్రం సాధించుకుని పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారు అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క ఆమెను కూడా అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు కానీ



హామీలను ప్రజలకు చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర అభివృద్ధిలో పది సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో రంగ రెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ వెంకటరమణారెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మెన్ బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, నాయకులు మంచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్,దిద్యాల శ్రీనివాస్,గౌస్ ఖాన్,కొనమొల శ్రీనివాస్, హనుమంతు, రాజేందర్, బుచ్చిరెడ్డి, వీరాచారి, చరణ్, రాఘవేందర్,రమేష్,రాజు నాయక్,బీక్య నాయక్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శోభన దేశ్ పాండేకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-25 ప్రదానం



**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు వస్తుందని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ సెక్రెటరీ జనరల్, విద్యావేత్త జక్కుల విజ్ఞత అన్నారు. 37 ఏళ్లుగా విద్యా రంగానికి సేవలు అందించిన సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డా.శోభన దేశ్ పాండే పదవీ విరమణ సందర్భంగా టీసీసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ డి.శోభనకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2025ను పూలమాల, జ్ఞాపికతో జక్కుల విజ్ఞత, రవీందర్, డా. కె.రాధిక రెడ్డి, ప్రొ.సారా నాహిద్, వనిత మహా విద్యాలయ కార్యదర్శి ఇ.రాజేందర్ లు ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ మేనేజ్మెంట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా.శోభనను సన్మానించి అభినందనలు తెలిపారు

## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం




**నాగర్ కర్నూల్, జూన్ 02ప్రజా జ్యోతి** తెలంగాణ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని రాధాకృష్ణ భవన్ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సోమవారం అధ్యక్షులు జే.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి,ప్రొఫెసర్ జయశంకర్ ల చిత్రపటాలకు పూలమాల వేసి,జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము ఒక చారిత్రాత్మక విజయమని, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, ప్రపంచం గతంలో ఎన్నడూ చూడనటువంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం,భారతదేశం పరిస్థితులను ఎదుర్కొని నడుస్తున్నదని రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదన్నారు. తెలంగాన రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైన ఉద్యమకారులు,అనుమతించిన ప్రభుత్వాలు, అసువులు బాసిన అమర వీరులు అందరికీ ధన్యవాదాలు అని అమర వీరులకు జోహార్లు తెలిపారు. తదనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, వెంకట శెట్టి,బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,వేణుగోపాల్,సాయిరెడ్డి,సంజీవ గౌడ్, లక్ష్మయ్యలు ప్రసంగించారు.కార్యక్రమంలో సభ్యులు పాండురంగయ్య,భగవంతురెడ్డి,వెంకట్ రెడ్డి, పాండురంగయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తాసిల్దార్



**మహమ్మదాబాద్, గండీడ్, జూన్ 2 ప్రజా జ్యోతి,** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గండీడ్ మండల తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తాసిల్దార్ మల్లికార్జున రావు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి, ఆర్ ఐ, మరియు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చితారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్ మరియు చైర్మన్ సొంటిరెడ్డి పున్నా రెడ్డి ఈ కార్యక్రమాన్ని జండా వందనం తో ప్రారంభించగా ఉపాధ్యాయ బృందం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలతో గౌరవ వందనం సమర్పించి తెలంగాణ రాష్ట గీతాలాపనతో ముగించారు.

# త్యాగాల తెలంగాణను అభివృద్ధిలో ముందుంచుదాం



**మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్. జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల అలంకరిస్తూ, ఎన్.సి.సి క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తూ, జాతీయ జెండాను ఎగరవేస్తూ అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది సంచలనం సృష్టించిన ఒక గొప్ప మహా ఘట్టం తోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రజలందరి ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ప్రధాన భూమిక పోషించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ ను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఆవిర్భావంలో ప్రజల్లో తెలంగాణ ఆవశ్యత గూర్చి నొక్కి చెప్పటం సభలు, సమావేశాలు అలాగే చర్చల ద్వారా తెలంగాణ ఏర్పాటు సామాన్య మానవునికి కూడా తెలంగాణ సాధించుకోవడం అనే భావన, ఉద్రేకం ఒక ఆకాంక్షగా తీసుకెళ్లి నటువంటి మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ వారు వేసిన పునాది ప్రజల్లో ముఖ్యంగా తెలంగాణ సమాజంలో తెలంగాణ ప్రజలు ప్రపంచంలో ఎక్కడెక్కడ ఉన్నారో అందరూ కూడా తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాంది పలికి సుమారుగా 58 సంవత్సరాల ఉద్యమం చేసిన తర్వాత ఈ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ప్రజల యొక్క ఆకాంక్ష, పోరాటం ,విజయం ఈ మూడు కలిపితే తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం నెరవేర్చుకోవడానికి ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి ఈ తెలంగాణ సంస్కృతి, భాషను, సాంప్రదాయాల్ని కాపాడుకోవడం కోసం ఎంతోమంది ప్రాణాలు త్యాగం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థులు తమ ప్రాణాలను బలిగావించి ఈ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాలు చేసి శాంతియుతంగా ఈ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో సామాన్య ప్రజలు కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు విద్యార్థులు అందరూ కలిసి సమైక్యంగా పోరాడి ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొని దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో చివరి రాష్ట్రంగా ఏర్పడినప్పటికిని అనతి కాలంలోనే అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నటువంటి సందర్భం మనం చూస్తూ ఉన్నాం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులు, ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు అభివృద్ధికి దోహదం చేసే విధంగా ఉండటం, వనరుల పరంగా చూసినట్లయితే తెలంగాణ రాష్ట్ర జీవనధులైనటువంటి గోదావరి కృష్ణానది తెలంగాణ రాష్ట్రం గుండా ప్రవహిస్తూ ఇక్కడున్న రైతులకు సాగునీరు సామాన్య ప్రజలకు త్రాగునీరు అందించడానికి దోహదపడుతున్నాయి వీటిని మనం గనుక మంచిగా వినియోగించుకున్నట్లయితే తెలంగాణ రాష్ట్రంలోని భూభాగం అంతా సస్యశ్యామలంగా కనబడడం జరుగుతుంది. వ్యవసాయాన్ని మరింత పురోభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుంది అదేవిధంగా సింగరేణి కాలనీస్ అయినా సహజ వనరులు తెలంగాణ రాష్ట్రంలో ఉండటం దేశానికి తలమానికంగా భావించాలి, అలాగే నల్లమల్ల అడవులు కూడా ఈ రాష్ట్రానికి సహజ వనరులుగా ఉండటం గొప్ప విషయం దానివల్ల బయోడైవర్సిటీ వర్షపాతం రావడానికి ఈ నల్లమల్ల అడవులు దోహదపడుతున్నాయి ఇంకా పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి సాధిస్తూ హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఉన్న గొప్ప పరిశ్రమలు ఉండటం వీటన్నింటినీ ఉపయోగించుకొని చివరిగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ అతి త్వరలోనే భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా వర్ధిల్లడానికి కావలసిన సహజ వనరులు మెండుగా ఉన్నాయి, వీటిని సద్వినియోగం చేసుకొని పరిపాలించే ప్రభుత్వాలు ఇప్పుడున్న సహజ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కావలసిన సహకారం ప్రజల నుంచి రావాలి ముఖ్యంగా యువత, విద్యారంగంలో ఉన్న మేధావులు ప్రభుత్వాలకు చక్కని సూచనలు చేయడం అదేవిధంగా ప్రజల్ని చైతన్యవంతం చేయాలి ఏ ప్రభుత్వమైతే రాష్ట్ర అభివృద్ధికి ప్రోత్సాహకంగా ఉంటుందో అటువంటి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశాల్ని ప్రజల్లో నుండి చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేసినట్లయితే ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నాము ఆ ఉద్దేశం నెరవేర్చుకోవడానికి అవకాశం ఉంది ముఖ్యంగా రాష్ట్రం ఏర్పాటు నీళ్ళు, నిధులు, నియామకాలు కీలకంగా ఉన్నాయి ఈ మూడు అంశాలు ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగింది వీటిని సంపూర్ణంగా సాధించుకున్న రోజున తెలంగాణ రాష్ట్ర సాధన సార్థకతమవుతుంది వాటిని సాధించుకునే దిశగా మనందరం కూడా కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షిస్తూ అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోనే ఒక మంచి రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, కళాశాల కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, పొలిటికల్ సైన్స్ విభాగధిపతి మద్దిలేటి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మద్దూర్‌లో డబుల్ రోడ్డు పనులు ప్రారంభించిన సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి

**కోట్ల నిధులతో మద్దూరు మండలం అభివృద్ధి:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు**

**మద్దూర్ నుండి ఖాజీపూర్ వరకు రూ.23.10 లక్షలు**

**మద్దూర్ నుండి రేనివాట్ల వరకు రూ.30.52 లక్షలు**

**భూనిడ్ నుండి వింజమూర్ శివారు వరకు రూ.6.39 లక్షలు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్02:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి మరియు కాడ వెంకటరెడ్డి. సోమవారం రోజు మద్దూర్ నుండి వయా చిన్నారెడ్డిపల్లి మోమీనాపూర్ గ్రామం వరకురూ.30.52 లక్షలు, మద్దూర్ నుండి ఖాజీపూర్ వరకు 23.10 లక్షలు మరియు భూనీడ్ నుండి ఇంజమూర్ వరకు 6.39లక్షలు రూపాయలతో డబుల్ బీటీ రోడ్లుగా మారనున్నాయి. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నియోజకవర్గం మరో నియోజకవర్గానికి ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందు ఉంచే విధంగా మారబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,రమేష్ రెడ్డి, వీరారెడ్డి, హన్మీరెడ్డి,జంగంబాబు, మల్లికార్జున్,రహీం,మద్దూర్ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప,విరేష్ గౌడ్,ఖాజీపూర్ గ్రామ అధ్యక్షుడు మహిపాల్,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలంగాణ ప్రజలకి శుభాకాంక్షలు తెలిపిన పామేన భీమ్ భరత్




**మొయినాబాద్ జూన్ 2( ప్రజా జ్యోతి )** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఉదయం మొయినాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీ ఆర్ ఎస్ రెండు దశలు అధికారం. చేపట్టినా ఆకాంక్షలు నెరవేర్చకపోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిదేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది .మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, మహిళా సాధికారికత కోసం ఉచిత వడ్డీ, సన్నరకాలకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు.

బీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా కలగా మారిన రేషన్ కార్డు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు జారీ చేస్తున్నాం.గతంలో దొడ్డు రకం బియ్యం స్థానంలో సన్న రకాల బియ్యం అందజేస్తుండడంతో ప్రజలు పూర్తి గా సద్వినియోగం చేసుకుంటున్నారు ,ధరణి భూ సమస్యల సృష్టికి మూలం అయితే.. భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి మార్గం.గ్రామాల్లో నే ఎక్కడిక్కడ సమస్యలు పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుండడం తెలంగాణ రాష్ట్ర పట్టుదలకు నిదర్శనం.

ధరణి లో పొరపాట్లు జరిగితే సవరించే అవకాశం లేదు..భూ భారతి లో సమస్యలు పరిష్కరించేలా సవరణ చేపట్టే అవకాశం తో పాటు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నాం.ఈ ఏడాది రబీ లో 4.60 లక్షల వరిధన్యం సేకరించినం.

మరియు దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. 2014 జూన్ 2న ఆ కల సాకారమైంది. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. దీని వెనుక ఎందరో మహామహుల పోరాటం, శ్రీకాంతచారి లాంటి యువకుల ప్రాణత్యాగాలు ఉన్నాయని గుర్తు చేసి అమర వీరులకి జోహార్లు చెప్తూ వారికి నివాళులు అర్పించారు ,ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ గారు , మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తమ్మాలి మనయ్య మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి జెడ్పి %ఖీజ%టిసి కంజర్ల భాస్కర్ ఏఎంసీ డైరెక్టర్లు బాలకృష్ణారెడ్డి అజిత్ నగర్ జైపాల్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు తోలకట్ట సత్యనారాయణ నాగిరెడ్డి గూడా సద్గుణ చారి మొయినాబాద్ ఎంపీటీసీ కేబుల్ రాజు , చందనగర్ ఎంపీటీసీ గణేష్ గౌడ్ ,పెద్ద మంగళారం యాదయ్య, అర్జున్, కిసరి సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్లు మినాజ్ రాజేష్ గౌడ్ జయరాం రెడ్డి ఫిషర్మెన్ కమిటీ మండల అధ్యక్షుడు బిక్షపతి ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు అజిత్ నగర్ మహేందర్ రెడ్డి కేతిరెడ్డిపల్లి మహేందర్ చిన్న మంగళారం రాములు కనకమామిడి నిరంజన్ రెడ్డి హిమాయత్ నగర్ రమేష్ ముదిరాజ్, ఎన్కేపల్లి రాజేష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, ఆలూరు రాములు మర్రి వంశీధర్ రెడ్డి ,గుర్రాల భాస్కర్, కనగాల రాజు విజయరాజు శ్రీకాంత్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ. మధు అమలాపూర్ సురేష్, ఆలూరు మహేష్ ,అజిత్ నగర్ మాణిక్య రెడ్డి ,కుమ్మరి వెంకటేష్ ,సురంగల్ మహేందర్ రెడ్డి కేతిరెడ్డిపల్లి నరసింహారెడ్డి మొయినాబాద్ ఇమ్రాన్ వాజిద్ వినోద్ కుమార్ కంజర్ల శ్రీను మహేష్ బాకారం చంద్రశేఖర్ ఎలుకగుడా బిక్షపతి విజయ్ నాగిరెడ్డిగూడా సుధాకర్ చిన్న మంగళారం నర్సింగరావు ఆంజనేయులు గుర్రాల రాజేందర్ శ్రీను వీరన్నపేట్ విట్టల్ సందీప్ రెడ్డి మైసని రవి అప్పోజిగూడ కృష్ణ జొన్నాడ రాజు ఆర్మీ కుమార్ నాగిరెడ్డి గూడ మాణిక్యం ఎద్మారుపల్లి బిక్షపతి రాయిచెట్టు గణేష్ పులగల గోపాల్ పెద్ద మంగళారం మల్లారెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తహసిల్దార్. కే. శివ శ్రీనివాస్.



**కల్హే ర్. 2.జూన్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.కల్హే ర్ తహసిల్దార్ కే శివ శ్రీనివాస మాట్లాడుతూ రాష్ట్రానికి అమరవీరుల త్యాగ ఫలితం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారు చేసిన త్యాగం లను గురించి తమ పిల్లలకు తెలియ చేయగలరని సంయుక్త రాష్ట్రం నుంచి విడిపోయి మంచి అభివృద్ధి కొరకు కృషి ఫలితాలు రాబట్టడానికి నిరంతరం యువకులు కృషి చేయాలని యువకులతో కోరారు.. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో. ఎంపీడీవో శరత్ బాబు. గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి.. కల్హే ర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం జండా వందనాన్ని ఎగురవేసి అమరవీరులైన తెలంగాణ వీరులకు వందనం రాష్ట్ర అవతరణ కొరకు పోలీసు శాఖ నుంచి చాలామంది తెలంగాణ కొరకు బలిదానం ఇచ్చిన వారున్నారని వారికి జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని తెలిపారు... కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సోనికో డాక్టర్ అనిల్ రెడ్డి. స్థానిక మెడికల్ ఆఫీస్ జెబా. తమ సిబ్బందితో కలిసి కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరించి తమ సిబ్బందితో అమరవీరుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించి వారి యొక్క త్యాగఫలమే తెలంగాణ అని స్మరించుకున్నారు. మండలంలోని కృష్ణాపూర్. మార్డి. బిబిపేట మాసానపల్లి మహాదేవపల్లి దేవునిపల్లి కేంద్రాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రజలు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి డివిజన్ దయారుగుడా, ప్రగతినగర్ లలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, గోట్టిముక్కల వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల దేశాల్, పుష్పరెడ్డి, తూము వేణు, మేకల సుదర్శన్, సంజీవరావు, అనిల్ కుమార్, బొట్టు రాజు, బచ్చలి రవి, గోవింద్ గౌడ్, కావేటి నాగార్జున, శివాచౌదరి, కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంవత్సరం అద్భుతమైన పనితీరు కనబరిచిన ఇఫ్కో

### 47% పెరిగిన నానో ఎరువుల అమ్మకాలు

**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):** ప్రపంచ నంబర్ 1 సహకార సంస్థ, ఇఫ్కో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ పన్నుల కు ముందు( పీబీటీ) రూ. 3,811 కోట్ల లాభాన్ని నమోదు చేసింది, దీనితో పాటు నానో ఎరువుల అమ్మకాలు 47% పెరిగినట్లు నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం (2023-2024)లో అమ్ముడైన 248.95 లక్షల బాటిళ్లతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం (2024-2025) 365.09 లక్షల నానో-ఎరువుల బాటిళ్లు అమ్ముడయ్యాయి. ఇఫ్కో 24-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 41,244 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసింది.ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని మీడియాతో మాట్లాడుతూ, ఇఫ్కో యొక్క అద్భుతమైన వృద్ధి గణాంకాలు సహకార సే సమృద్ధి కలను సాకారం చేసుకోవడం దేశంలోని మొత్తం సహకార రంగానికి గర్వకారణమని అన్నారు. ఆయన మాట్లాడుతూ... సొసైటీ వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ. 3000 కోట్లకు పైగా లాభాన్ని నమోదు చేసిందని ఆయన తెలియజేశారు.గత 23 సంవత్సరాలుగా,ఇఫ్కో తన సభ్యులకు పెయిడ్ అప్ షేర్ కాపిటల్ పై 20% డివిడెండ్‌ను అందించిందని,సమానమైన,స్థిరమైన వృద్ధికి దాని అంకితభావం,నిబద్ధతను ఇది వెల్లడిస్తోందని ఆయన అన్నారు.కేంద్ర రసాయనాలు,ఎరువుల మంత్రిత్వ శాఖ మద్దతుతో,నానో-ఎరువులు సొసైటీకి కీలకమైన కేంద్రంగా ఉన్నాయి. విస్తృతమైన అవగాహన ప్రచారాలు,పరిశోధనలు సొసైటీ రైతులలో ఉత్పత్తుల ఆమోదాన్ని పెంచడంలో సహాయపడ్డాయి. ఇఫ్కో 2.5 లక్షలకు పైగా స్ప్రేయర్‌లను పంపిణీ చేసింది,రైతులకు ఇఫ్కో నానో యూరియా%ు%నానో డిఎపి స్ప్రే చేయడానికి అగ్రి డ్రోన్‌లను అందించడానికి ఇఫ్కో కిసాన్ డ్రోన్”ను పరిచయం చేసింది .ప్రముఖ అంతర్జాతీయ సహకార సంస్థ అయిన యూరిసిస్ మరియు ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ ఐసిఏ ప్రచురించిన వరల్డ్ కోఆపరేటివ్ మానిటర్ డబ్ల్యు సి ఎం నివేదిక ప్రకారం ఇఫ్కో జిడిపి కి సహకారం వైపు నిష్పత్తికి సంబంధించి ప్రపంచంలో నంబర్ 1 కోఆపరేటివ్‌గా ర్యాంక్ పొందింది. ఇఫ్కో కు దేశవ్యాప్తంగా 35,600 కంటే ఎక్కువ సహకార సంఘాల సభ్యులుగా వున్నాయి . 21 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 500 కంటే ఎక్కువ ఫీల్డ్ ఆఫీసులతో, ఇఫ్కో దేశవ్యాప్తంగా 5 కోట్లకు పైగా రైతులకు సేవలు అందిస్తుంది మద్దతు ఇస్తుంది. ఈ సంస్థ 4 దేశాలలో కార్యకలాపాలతో విస్తృత స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలను నిర్వహిస్తోంది . ఇఫ్కో మొత్తం 10 తయారీ యూనిట్లను కలిగి ఉంది.గత సంవత్సరం న్యూఢిల్లీలో జరిగిన ఐసిఎ 2024 సమావేశంలో ఇఫ్కో ఎండి డాక్టర్ ఉదయ్ శంకర్ అవస్థికి ‘రోచ్‌డేల్ పయనీర్స్ అవార్డు’ 2024 లభించింది. దేశంలో ఎరువులు వ్యవసాయ రంగంలో జీవితకాలపు విశేష కృషికి సహకార భారతి 8వ జాతీయ సమావేశంలో డాక్టర్ అవస్థికి ‘ఫెర్టిలైజర్ మ్యాన్ ఆఫ్ ఇండియా’ బిరుదు తో గౌరవించారు.

# సొంత రాష్ట్రంలో ప్రజలు మరింత దోపిడీకి గురవుతున్నారు

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**




**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ మరియు జగద్గిరిగుట్టలో జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని దోపిడి పోవాలంటే సొంత రాష్ట్రం ఏర్పడాలని ప్రజలు పోరాటం చేస్తే ఆ పోరాటాన్ని అవకాశంగా మలుచుకొని తెలంగాణ రాష్ట్ర సమితి నాయకత్వం ఉద్యమాన్ని ఉధృతం చేసి చివరికి వందలాదిమంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని, కానీ నేడు తెలంగాణ కొంతమంది చేతుల్లో బంధీ అయిందని సంపద మొత్తం లూటీ అయిందని ప్రాజెక్టుల పేరుతో వేలాదిమంది ప్రజలు తమ గోడు ఊరు వ్యవసాయం కోల్పోతే ఇంకా పునరావాసం అందుకోకుండా వేలాది మంది ప్రజలు ఉన్నారని ఇలా ఏ రకంగా చూసినప్పటికీ సొంత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మరింతగా దోపిడీకి దగాకు గురయ్యారని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు మేలు చేకూరుస్తది అనుకుంటే అప్పటి అధికారులే అప్పటి నాయకులు అప్పటి కబ్జాదారులే నేడు మళ్ళీ కాంగ్రెస్ కండువా కప్పుకొని తిరుగుతున్నారని దీనివల్ల లాభపడేది అవకాశవాద రాజకీయ నాయకులు తప్పించి పేద మధ్యతరగతి ప్రజలు మాత్రం కాదని ఇప్పటికైనా ప్రజలంతా వాస్తవాలను తెలుసుకొని నిజంగా ప్రజల కోసం నిత్యం మాట్లాడే కమ్యూనిస్టుల వైపు నిలిస్తే దోపిడిదారులను తరిమి ప్రజారాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు యేసు రత్నం మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఆశించినటువంటి ప్రజలు మోసపోయారని, గద్దర్కీకుతున్న వాళ్లంతా తెలంగాణ కోసం పోరాటం చేయని వాళ్లేనని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని తూతూ మంత్రంగా కొంతమందికి కవిల పేరుతో కోటి రూపాయలు ఇస్తే సరిపోదని అందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,సహాయ కార్యదర్శులు వి హరినాథ్ రావు, డి రాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, సత్యవతి, జయమ్మ, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, సహదేవ రెడ్డి, సదానంద్, సాయిలు, దుర్గయ్య,

ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, కీర్తి, విక్రమ్, సుంకిరెడ్డి, భీమేష్, సత్తిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య,రాజు, దేవానందం, రవి, ప్రభాకర్, జంబు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను త్యాగాలను స్మరించుకోవాలి

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు చంద్ర రెడ్డి**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్తీలోని రోడ్ నెంబర్ 1 మధ్య రోడ్ లో జాతీయ పతాకాన్ని చంద్ర రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు త్యాగాలను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, టెంపుల్ చైర్మన్ పి. ధర్మారావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, తాటి కిరణ్, బాల్ రెడ్డి, కనకా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, జాల శంకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నిరంజన్, రాజిరెడ్డి, జి శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జె వెంకటరెడ్డి, రహీం, రాజు, కె.అరుణ, లక్ష్మి, మణెమ్మ, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరవద్దు

**కేసీఆర్ నగర్ 93 బ్లాక్ అధ్యక్షుడు జయ్ కుమార్ గుప్తా**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువద్దని కొల్లూరు లోని కేసీఆర్ నగర్ లో గల 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా 93 బ్లాక్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బ్లాక్ సభ్యులతో కలిసి జయ కుమార్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష నేతలపై ఉందని తెలిపారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పై ఉందని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో 93 బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్, వివిధ పార్టీల నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అధికారిగా గాలి యాదయ్య



**యాలాల్ జూన్ 2 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవ ఉద్యోగ ఎంపికైన గాలి యాదయ్యకు ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ రేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ... తన విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. భవిష్యత్తులో ఈ అవార్డు తనను మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి కష్టపడి పనిచేయడానికి దోహదం చేస్తుందన్నారు.

## బహదూర్ పల్లిలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలక్రిష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కిడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కర్రోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జీవెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పందరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్ మరియు కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

**నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఆయన స్థానిక నాయకులు సదస్సు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అందుకు కృతజ్ఞత గానే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షల మీదకే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జవహర్ రైల్వే కాలనీలో
# సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**జవహర్ రైల్వే కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న భానుక నర్మద మల్లికార్జున్..**



**సికింద్రాబాద్.. కంటోన్మెంట్. జూన్ .2(ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6 వ వార్డ్ లో గల జవహర్ రైల్వే కాలనీ లో 13 లక్షల కంటోన్మెంట్ బోర్డ్ నిధుల తో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ పాల్గొని పనులను ప్రారంభించారూ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గతంలో కాలనీ కి సంబంధించి రోడ్లు,డ్రైనేజ్ మరియు బోర్ లను వేయించడం జరిగింది అని,రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ కు సంబంధించి %ఎజూ% ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లే హాల్ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక కాలనీవాసులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జె ఆర్ సి మెహెర్ప్రసాద్, జగన్నాథం,సుధాకర్ రెడ్డి,బి.మహేష్,సీతాంశెట్టి కుమార్, పి ఎమ్ రమేష్, జోష్ణ. తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు. 13 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6 వ వార్డ్ లో గల జవహర్ రైల్వే కాలనీ లో 13 లక్షల కంటోన్మెంట్ బోర్డ్ నిధుల తో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద పాల్గొని పనులను ప్రారంభించారూ. ఈ సందర్భంగా

ఆమె మాట్లాడుతూ.... గతంలో కాలనీ కి సంబంధించి రోడ్లు,డ్రైనేజ్ మరియు బోర్వెల్ వేయించడం జరిగింది అని,రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ కు సంబంధించి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లే హాల్ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక కాలనీవాసులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు భానుక మల్లికార్జున్. కాలనీ సభ్యులు జె ఆర్ సి మెహెర్ ప్రసాద్,జగన్నాథం,సుధాకర్రెడ్డి,బి.మహేష్,సీతాంశెట్టి కుమార్, పి ఎమ్ రమేష్, జోష్ణ. తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన కార్పొరేటర్ దొడ్డ వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, జి.ప్రభాకర్, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, సంగమేష్, అగ్రవాసు, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, రాజుగౌడ్, రాజ్యలక్ష్మి, అరుణ,

సౌందర్య, షేక్ బీబీ, పుట్టం దేవి, వల్లి రమణ, జబీన్, సరిత పాఠశాల సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు,

ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మీ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసింది కేసిఆర్

**దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంకల్ప బలమే ఆయుధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల తన పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, అన్ని రంగాల్లోని కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ఇందుకు కెసిఆర్ శాంతిభద్రతల విషయంలో కానీ, నీటి ప్రాజెక్టులు, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం సాధన కోసం బలిదానమైన అమరుల త్యాగాలను మరువలేము

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం బరిధానమైన అమరుల త్యాగాలను మరవలేమని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ భవాని భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నాగప్ప, అధ్యక్షుడు బాలయ్య, రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కార్ల తిరుపతి రెడ్డి, కోశాధికారి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎం డి యూసుఫ్, ఎల్లా రెడ్డి, ఆరోగ్యం, వేణు, సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి అమరుడైన అమరవీరులకు జోహార్లు

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ఆంధ్ర వలస పాలన ను వ్యతిరేకించి తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఎన్ ఎస్ యు ఐ తరుపున ఉద్యమ జోహార్లు తెలియజేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. అమరుల త్యాగాల పై ఏర్పడ్డ తెలంగాణ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయానికి గురి అయ్యిందని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా ప్రభుత్వం లో అమరుల ఆశయాలను ఖచ్చితంగా నెరవేర్చి దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే భాద్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు అని అన్నారు. ఆకలితో అయినా చస్తాం గాని ఈ అవమానాలు, ఆధిపత్యాన్ని మేము భరించలేం అని సాధించుకున్న తెలంగాణ కానీ స్వరాష్ట్రం సాధించామనే సంతోషం కరువైందని అన్నారు. గత పదేళ్ళు అదే నియంత రాచరిక పోకడలను భరించామని, అసలైన స్వేచ్ఛ తెలంగాణను సాధించుకున్నాం, దొరపాలన నుండి విముక్తి పొందామని అన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**పోచమ్మ వారి తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలి**

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్**



మొయినాబాద్: జూన్ 2 (ప్రజా జ్యోతి ) పోచమ్మ తల్లి ఆశీస్సులతో వెంకటాపూర్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో బాగుండాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్ అన్నారు. సోమవారం మొయినాబాద్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెంకటాపూర్ లో నూతనంగా శ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రజలు పోచమ్మ తల్లి ఆశీస్సులతో పాడి పంటలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మానయ్య, డైరెక్టర్ జైపాల్ రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ కేబుల్ రాజు, ఎంపీటీసీ గణేష్, విఠల్ యాదవ్ , నర్సింగ్ రావు, మహిపాల్ రెడ్డి, సురేష్ మాజీ సర్పంచ్ మనోజ్ వై బాలరాజ్ చంద్రశేఖర్, మాణిక్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో క్రీడా విజేతలకు. క్రీడా దుస్తులు బహుకరణ...

**కల్హేర్. తహసిల్దార్ కే శివ శ్రీనివాస్**



కల్హే ర్. 2. జూన్. ట ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ తహశీల్దార్ కే శివ శ్రీనివాస్ జాతీయస్థాయిలో అత్యున్నత స్థాయిలో ప్రదర్శన తో బహుమతులు పొందిన జాతీయ మహిళ క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళా క్రీడాకారులకు ప్రాక్టీస్ దుస్తులను బహుకరించారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఊరు మండలం జిల్లా రాష్ట్రం దేశం యొక్క పేరు ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్లాలంటే అత్యుత్తమ మార్గం క్రీడలని. మనసు. దృఢ సంకల్పం. పట్టుదల వంటి కృషితో క్రీడలలో రాణించగలమని అప్పుడే దేశం యొక్క పేరును నిలబెట్టడానికి కృషి చేస్తున్న మీలాంటి మహిళ క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అభినందన సభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశం. రెవిన్యూ సిబ్బంది వ్యాయామ పాఠశాల సిబ్బంది క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టాన్ని గుర్తించి రాష్ట్రాన్ని ఇచ్చింది

# తెలంగాణ తల్లి సోనియమ్మ

**అమరవీరులకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ దయ్యాల పార్టీ**

**తెలంగాణ రాష్ట్రానికి జాతిపిత ఎప్పటికైనా ప్రొఫెసర్ ప్రొఫెసర్ జయశంకర్ సారే**

**ఐటీ టవర్కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టనున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే**

**దేవుడులాంటి మా చిన్నారెడ్డిని అవమానపరిచిన మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయ**

**ఉద్యమకారులను శాలువాలతో సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తుఎగిసిన ఉద్యమంలో అమరులగా నిలిచిన అమరవీరులను, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసింది బీఆర్ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత 60 సంవత్సరాలుగా తొలి, మలిదశ ఉద్యమాలలో పాల్గొని ఎంతోమంది తెలంగాణ వాదులు, విద్యార్థులు అమరులయ్యారని, రాష్ట్ర సాధనకై అమరులైన కుటుంబాలను ఉద్యమకారులను నమ్మించి వంచించింది బీఆర్ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏకమై ఉవ్వెత్తు నిరసనలు చేపడితే (చిన్నమ్మ) సుష్మా స్వరాజుతో పాటు ఎంతోమంది పార్లమెంట్లో నిరంతరాయంగా గళం వినిపించిన విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు. ఎట్టకేలకు తెలంగాణ తల్లి సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ తల్లి సోనియా గాంధీ నిర్ణయంతోనే రాష్ట్రం సిద్ధించిందని ఢిల్లీ వెళ్లి కాళ్లు మొక్కిన కల్వకుంట్ల కుటుంబం స్వార్థపూరిత రాజకీయ పాలనతో తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు అమరులకు తీరని నష్టం చేసిందని ఆయన విమర్శించారు. తెలంగాణ వాదం ఎంతో బలంగా వినిపించిన 2014 ఎన్నికలలో ఓటమిపాలైన కొందరు నాయకులు మాలాంటి ఎందరో నాయకుల కష్టంపై 2018 ఎన్నికలలో విజయం సాధించి అమరులను, మాలాంటి వారిని మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరించి వనపర్తిని ధ్వంసం చేశారని ఆయన అన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారుల స్థూపం నిర్మించేందుకు స్థలం దొరకలేదా అని ఆయన సూటి ప్రశ్న వేశారు. గజ్జ కట్టి గలమెత్తి గర్జించిన గద్దర్ లాంటి విప్లవ నాయకులను సైతం అవమానపరిచిన వారికి నేడు తగిన శాస్తి జరిగిందని దూషించారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న స్వర్గీయ గద్దర్ కుటుంబంలో నుంచి ఆయన కుమార్తె వెన్నెలని తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించి గౌరవించుకున్నది తెలంగాణ సర్కార్ అని ఆయన పేర్కొన్నారు. నాడు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉండి అప్పటి వనపర్తి ఎమ్మెల్యే అయిన డాక్టర్ చిన్నారెడ్డిని ఎన్నో రకాలుగా అవమానపరిచిన నాయకులు నేడు తమను అవమాన పరుస్తున్నారని అగౌరవ పరుస్తున్నారని రచ్చ కెక్కి పరువు నష్టం జరిగిందంటూ 10 కోట్లకు కోర్టు నోటీసులు పంపించడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులపై ఎన్నో కేసులు ఉన్నాయి కానీ పదవులు పొందిన మీ ఇంట్లో మీపై ఎన్ని కేసులు ఉన్నాయో బహిర్గతం చేయాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. తెలంగాణలో దయ్యాల పార్టీలతో పాటు దేవత లాంటి కాంగ్రెస్ పార్టీ సైతం ఉందని కాంగ్రెస్ పార్టీ పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ జాతిపితంగా ప్రొఫెసర్ జయశంకర్ పేరుని ఎప్పటికైనా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అలాంటి ప్రొఫెసర్ జయశంకర్ పేరును వనపర్తి లో నిర్మించబోయే ఐటి టవర్కు పెట్టబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వనపర్తిలో తెలంగాణ ఉద్యమకారుల పేరున మెడికల్ కళాశాల వద్ద ఉన్న చౌరస్తాకు తెలంగాణ చౌరస్తా అని తీర్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో తెలంగాణ స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి లోని తెలంగాణ ఉద్యమకారులను సముచితంగా గౌరవించుకుంటామని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించి తీరుతామని ఎమ్మెల్యే వివరించారు. తెలంగాణ నియోజకవర్గ ప్రజల విలువను కాపాడేందుకు తాను కట్టుబడి ఉంటానని వనపర్తి నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి సముచితంగా గౌరవించుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఉద్యమకారులు యోగానంద రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మహమ్మద్ లతీఫ్, రాజశేఖర్ రెడ్డి, మన్సూర్ ఆలీ, చీర్ల సత్యం సాగర్, ఎండి కాజా, కూరగాయల రవి, ఏఆర్ గౌడ్, దేవన్న నాయుడుతో పాటు పలువురు ఉద్యమ కారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి చందానగర్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు,జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ పోరాటంలో అమరులైన పోరాట యోధులకు నివాళులర్పిస్తూ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో బీసీల ఆత్మగౌరవం కోసం మరోక సామాజిక ఉద్యమం చేయాలని అన్నారు. సమాజంలో మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సమాన వాటా కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరికీ వెనుకబడిన కులాలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించాలి అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ భేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒం గోరు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ సంఘాల అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్,రాష్ట్ర




ప్రధాన కార్యదర్శి కృష్ణ, మియాపూర్ బిసి సంఘం అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ బీసీ నాయకులు డాకయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం కిషోర్, మున్నూరు సంఘం వినోద్,

మరియు బిసి మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

### మున్సిపల్ 100 రోజుల కార్యచరణ ప్రణాళిక సమావేశం







చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. అవతరణ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్, పిఎసిఎస్, ఏఎంసీ, కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ 2047 100 రోజుల కార్యచరణ ప్రణాళిక సమావేశాన్ని చేవెళ్ల పుష్కరిణి వద్ద మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని దీనికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలు 12 గ్రామాలలో 18 వార్డులలో వార్డు ఆఫీసులు ఓపెన్ చేసి కమిటీలు వేయాలన్నారు. రాష్ట్రంలోనే చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధి చేసి చూపించాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను సేకరించడం రాబోయే వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని నాళాలు డ్రైనేజీ పూడిక తీత పనులు వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కల్లో నాటడం హరితవనాలు పెంచడం దోమల నివారణకు మందు స్ప్రే చేయాలని ఇంకుడు గుంతల నిర్మాణం చేయాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో మున్సిపల్ పీఠాన్ని సొంతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు సన్మానించారు. మున్సిపల్ డంపింగ్ యార్డ్ కు స్థలాన్ని కేటాయించాలని కమిషనర్ ఆర్డీవోను కోరారు. చేవెళ్ల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశనని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ, బలవంత్ రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ఏఎంసి చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ జెడ్పిటీసీ మర్పల్లి మాలతీ కృష్ణా రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మల్లారెడ్డి గూడ మోహన్ రెడ్డి, దామరగిద్ద వెంకటేశం గుప్తా, కందవాడ సర్పంచ్ సాయిరెడ్డి, ఊరేళ్ళ ఏ.డి జహంగీర్, న్యాలట లావణ్య శంకర్, ఉపసర్పంచ్ లు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, ఎంపిటీసీ, గుండాల రాములు, బక్కా రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ రాంరెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, మహిళ సంఘాలు, ఆశ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఏసీపీ రవి కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు సాయిబాబా చౌదరి



కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి ఏసీపీగా ఈ.రవి కిరణ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి జోన్ లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.

## నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లు

### కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి): పేదల సొంతింటి స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు అని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మల్కీజుగూడలో లబ్ధిదారులైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి మమత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముగ్గులు పోసి నిర్మాణ పనుల్ని ప్రారంభించారు. అనంతరం సుధాకర్ మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కల ఓ సువర్ణ అవకాశమని నిరుపేదలకు సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సాధ్యం చేస్తుందని అన్నారు. సొంతిల్ల నిర్మాణంతో పేద ప్రజల్లో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన నిరుపేదలు సొంతింటి కలను సాకారం చేసుకునేలా పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే రంగారెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గౌరారం వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కోలన్ అనంతరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణంలో

# మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి





మెదక్ / పాపన్నపేట (ప్రజాజ్యోతి) జూన్ 02 :పాపన్నపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయం లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కామరతి దేవి కళ్యాణ మహోత్సవంలో సోమవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మండల నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులుసోములు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్దన్ రెడ్డి,ఏడుపాయల మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,ఆరేపల్లి తాజా మాజీ సర్పంచ్ దావుల శ్రీనాథరావు,ఎంపీటీసీ జ్యోతి సాయిలు, మండల మాజీ సర్పంచులు నర్సిలు, నవీన్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు వెంకటేశం సెట్,కొడపాక శంకర్, ఆరేపల్లి బిఆర్ఎస్ నాయకులు ఉమామహే శ్వరరావు మాణిక్ రావు , రమేష్ ,రామచంద్ర రావు ,రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ : ఎంపీడీవో



సిర్గాపూర్ జూన్ 02(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో మల్హార్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా రాష్ట్రావతరణ వేడుకలు

### ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు..



కంటోన్మెంట్/ సికింద్రాబాద్ జూన్ 2 ( ప్రజా జ్యోతి) ఎన్నో త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం కలగాలని ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు. సికింద్రాబాద్ లో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సితాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను తాము నిర్వర్తిన్చామని, ప్రజల సహకారం మరవలేనిదని తెలిపారు. ఉద్యమకారులను తాము గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్ తో పాటు సితాఫలమండీ ఆసుపత్రి వైద్యాధికారులు, బీ ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వ కలిసి పూలే బొకే అందించి, శాలువతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, రాజు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన సీఐ



**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో చేవెళ్ల మండల హరితసేన ఇన్చార్జి పూలపల్లి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కొల్లగళ్ల భాస్కర్, ఎండి ఆసిఫ్, గోనె కరుణాకర్ రెడ్డి, శేరి శివారెడ్డి, మాధవ్ రెడ్డి, దండు సత్యం, ఎల్లన్న, కర్నె శివ ప్రసాద్,బ్యాగరి నర్సింలు, అబ్దుల్ గని, తెలుగు వెంకటేష్, సత్యనారాయణ చారి, బ్యాగరి సుదర్శన్, ఊరడి రాంప్రసాద్, నరహరి రెడ్డి, వెంకటయ్య భాస్కర్, ఉపేందర్ రెడ్డి, రవికుమార్, చాకలి కృష్ణ, టి.రాజు, కృష్ణ , సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజినెల్లి గ్రామ పాఠశాలకు స్వరాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంచిలు అందజేత



**జహీరాబాద్, సంగారెడ్డి జిలా ప్రజా జ్యోతి జూన్ 2** జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ పరిధిలోని కోహిర్ మండలంలోని రాజానెల్లి గ్రామంలో గ్రామానికి చెందిన స్వర్గీయులు టి స్వరాజ్ స్మృతిని గౌరవిస్తూ, వారి కుటుంబ సభ్యులు రాజనెల్లి ప్రభుత్వ పాఠశాలకి బెంచీలను పంపిణీ చేశారు. టి. సబితా స్వరాజ్ కుమార్తె టి. హనా ప్రియాంకా, కుమారులు టి. మోసెస్ అభిషేక్, మరియు టి. అభినవ్ డానియెల్ కలిసి జరిగింది. ఈ కార్యక్రమాన్ని టి. అభినవ్ డానియెల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్ పెక్టర్ సతీష్ కుమార్ వర్మ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత విద్యాను అభ్యసించి ఉన్నతంగా స్థాయికి ఎదగాలని ప్రసంగించారు. అలాగే రాజనెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఈ కుటుంబం చేసిన ఈ ఔదార్యమైన సహకారాన్ని పాఠశాల యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ధనరాజ్, ప్రకాష్, యేసయ్య, అంతయ్య, రాజు, నారాయణ, ఎవన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### సంగెంకలాన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణి

### దశల వారిగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజు రాష్ట్రవతరణ దినోత్సవం పురస్కరించుకొని తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకుగాను ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఒక పండగల కనిపిస్తుందని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో మిగిలిపోయిన పేదలందరికీ కూడా దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంచిది చేయడం జరుగుతుందని చెప్పారు. సకాలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారము బిల్లులు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడు సంతోషించే విధంగా భూమి, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. గతంలో ధనవంతులే సన్నబియ్యం తినేవారని అది నేటి ప్రజాప్రభుత్వంలో రేషన్ కార్డు ఉన్న పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువవికాసం ద్వారా ఆర్థిక సాయం చేసి, ఉపాధిని పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ పేదలకు అందజేసేందుకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తొలి రోజునే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం చేసిన విధంగానే ప్రతి గ్రామానికి కూడా బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. సంగెంకలాన్ గ్రామప్రజల కోరిక మేరకు తాండూర్ డి యంతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానాని చెప్పారు. నేను తాండూర్ కు వచ్చిన కొంత కాలంలోనే ఎమ్మెల్యే గా గెలిపించేందుకు తాండూరు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించారన్నారు. అదేవిదంగా తాండూరు బస్సు డిపోకు 55 నూతన బస్సులను తీసుకు రావడం జరిగిందన్నారు.మౌలిక సదుపాయాల కల్పన కోసం నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో దాదాపుగా రూ 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కౌడిపల్లిలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 2** మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సెక్రెటరీ వెంకటేశం , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు రఘు పటేల్ శ్రీనివాసరావు , బ్యాంక్ వద్ద మేనేజర్ నర్సయ్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పద్మ ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద వార్డెన్ ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ,ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆంజనేయులు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పీ ఆర్ డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద సమైక్య అధ్యక్షురాలు పుణ్యమ్మ పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ ఫర్వీన్ పాతిమ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రీకాంత్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బాలరాజ్ ,ఆదర్శ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ . ఎస్టి మినీ గురుకులంలో శ్రీ ప్రియ, మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ, స్పెషల్ ఆఫీసర్ ,కార్యదర్శులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ జహీర్ ఆర్ ఐ శ్రీహరి, మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్ అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో అంబరాన్ని తాకిన సంబరాలు

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

### ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):**60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన ధీరుడు మాజీ సీఎం కేసీఆర్ అని ఎన్నో నిరాహార దీక్షలు నిద్రలేని రాత్రులు రాస్తారోకలు అరెస్టులు లాటి చార్జీలు ధూంధాం సభలు సాగర హారాలు మిలియన్ మార్చ్ వేల మంది బలిదానాలు నేటి తెలంగాణ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమోల ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం 10 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అన్నారు. ఇచ్చిన హామీలను మర్చిపోయి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలంతా మరోసారి కెసిఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో రాష్ట్రానికి సీఎం కేసీఆర్ అవుతారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కర్నె శివప్రసాద్, తోట చంద్రశేఖర్, గోనె కరుణాకర్ రెడ్డి, శేరి శివారెడ్డి, మాధవరెడ్డి, రామా గౌడ్, దండు సత్యం, ఎల్లన్న, బ్యాగరీ నర్సింలు, సత్యనారాయణ చారి, అబ్దుల్ గని, తెలుగు వెంకటేష్ బ్యాగరీ సుదర్శన్, ఊరడి రాంప్రసాద్, నరహరి రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, ఉపేందర్ రెడ్డి, రవికుమార్, చాకలి కృష్ణ, రాజు, కృష్ణ ఆసిఫ్ పృధ్వీరాజ్ శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల గ్రామాలలో

# భూభారతి రెవెన్యూ సదస్సులు

### మూడో తారీకు నుంచి 20 తారీకు వరకు

### భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాం

### తహశీల్దార్ షాహిద బేగం



**బషీరాబాద్ జూన్02ప్రజా జ్యోతి :-** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు ఉంటాయని భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని బషీరాబాద్ తశీల్దార్ షాహిదా బేగం అన్నారు.తేదీ 03 నుండి 20వరకు భూభారతి చట్టము పై రైతులకు అవగాహన కల్పించెందుకు రెవెన్యూ సదస్సులు ఉంటాయని తహశీల్దార్ షాహిద బేగం.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రోజు రెండు గ్రామాల వారిగ రెవెన్యూ సదస్సులు ఉంటాయని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం కోసం మండలాన్ని రెండు టీములుగా విభజించడం జరిగిందని అన్నారు. ఒక టీంలో ఎమ్మార్వో షాహిద్ బేగం,టీం సభ్యులు సుధా ఎమ్మార్ఐ,అంజయ్య జూనియర్ అసిస్టెంట్, బిచ్చప్ప రికార్డ అసిస్టెంట్, చంద్రశేఖర్ చైన్ మెన్, హనుమంతు విఆర్ఏ, అల్లాపూర్ జిపి బిల్డింగ్ (బి) మూడో తారీకు సమయము 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు , ఇందర్ చెడు జిపి బిల్డింగ్ నాలుగవ తారీకు సమయము 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు,నవాంద్గి జిపి బిల్డింగ్ 5వ తారీఖు సమయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు, గంగ్వార్ జిపి బిల్డింగ్ ఆరవ తారీకు సమయము 10:30 నుంచి ఒంటిగంట వరక, క్యాద్గిర జిపి బిల్డింగ్ ఆరవ తారీకు తారీఖు సమయము ఒకటిన్నర నుంచి నుంచి సాయంత్రం ఐదు వరకు,జీవన్గి జిపి బిల్డింగ్ 9వ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, షాపూర్ మంతటి జిపి బిల్డింగ్ తొమ్మిదో తారీఖు సమయం ఒకటి 30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, మంతన్ గౌడ్ జిపి బిల్డింగ్ పదవ తారీకు సమయము 10:30 నుండి సాయంత్రం 5:30 వరకు, ఎక్మాయి జిపి బిల్డింగ్ 11 వ తారీకు సమయము 10: 30 నుంచి సాయంత్రం 5:30 వరకు,మైల్వార్ జిపి బిల్డింగ్ 12వ తారీకు సమయం 10 :30 నుంచి సాయంత్రం ఐదు వరకు, కంసాన్పల్లి (బి) జిపి బిల్డింగ్ 13వ తారీకు సమయం 10 :30 నుంచినుంచి సాయంత్రం ఐదు వరకు, కొత్లాపూర్ జిపి బిల్డింగ్ 16వ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు,దామర్ చేడ్ జిపి బిల్డింగ్ 17వ తారీకు సమయం పది ముప్పై నుంచి సాయంత్రం5వరకు, రెండవ టీంలో ఉప తహశీల్దార్ రుక్సానా బేగం టీం సభ్యులు వెంకటేష్ సీనియర్ అసిస్టెంట్, శివ చరణ్ ఎమ్మార్ఐ, గోవింద్ జూనియర్ అసిస్టెంట్ , నవీన్ జూనియర్ అసిస్టెంట్ , మునియప్ప రికార్డు అసిస్టెంట్ , అనంతయ్య ఓఎస్, రాజు వీఆర్ఏ, కాశీంపూర్ జిపి బిల్డింగ్ మూడవ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు, బద్లాపూర్ జిపి బిల్డింగ్ నాలుగవ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, కుపన్ కోట జిపి బిల్డింగ్ నాలుగో తారీఖు సమయము ఒకటి 30 నుంచి సాయంత్రం ఐదు వరకు, గోట్టిగ కాలాన్ జిపి బిల్డింగ్ ఐదో తారీకు సమయము 10:30 నుంచి ఒంటిగంట వరకు, గొట్టిగా ఖుర్దు జిపి బిల్డింగ్ ఆరవ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, రెడ్డి ఘనపూర్ జిపి బిల్డింగ్ 9వ తారీకు సమయము 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, మల్కన్ గిరి జిపి బిల్డింగ్ 9వ తారీకు సమయం ఒకటి 30 నుంచి సాయంత్రం ఐదు వరకు, మంతటి జిపి బిల్డింగ్ పదవ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు,నవల్గా జిపి బిల్డింగ్ 11 వ తారీకు 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, మ మత్లాపూర్ జిపి బిల్డింగ్11 వ తారీకు ఒకటి 30 నుంచి సాయంత్రం 5 వరకు, కంసాన్పల్లి ఎం జిపి బిల్డింగ్ 12 తారీకు సమయం 10:30 నుంచి ఒంటిగంట వరకు, మాసాన్ పల్లి ఎం జిపి బిల్డింగ్ 12వ తారీకు ఒకటి 30 నుంచి సాయంత్రం ఐదు వరకు, కోర్విచెడ్ జిపి బిల్డింగ్ 13వ తారీకు 10:30 నుంచి 1:00 వరకు, మర్పల్లి జిపి బిల్డింగ్ 16వ తారీకు సమయం 10:30 నుంచి ఒంటిగంట వరకు, పర్వత్ పల్లి జిపి బిల్డింగ్ 16వ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, ఇస్మాయిల్ పూర్ జిపి బిల్డింగ్ 17వ తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు, జలాల్పూర్ జిపి బిల్డింగ్ 18 వ తారీకు సమయము 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు, నీళ్లపల్లి జిపి బిల్డింగ్ 19 తారీకు సమయం 10:30 నుంచి సాయంత్రం ఐదు వరకు భూభారతి రెవెన్యూ చట్టం కార్యక్రమాలు ఉంటాయని తాసిల్దార్ తెలిపారు. ఇట్టి సదస్సులో రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపడం జరుగుతుందని కావున గ్రామ రైతులు ప్రజలు భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోగలరని అన్నారు. దరఖాస్తు చేయువారు పాత పాస్ పుస్తకం జిరాక్స్, కొత్త పాస్ పుస్తకం జిరాక్స్, ప్రొసిడింగ్, రిజిస్టర్ డాక్యుమెంట్, ఆదర్ జిరాక్స్, మరి ఇతర సంబంధించిన డాక్యుమెంట్స్ జిరాక్స్లు జిపి కార్యాలయం దగ్గరికి తీసుకుని రావాలని తాసిల్దార్ అన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన అదనపు ఎస్పి హనుమంతరావు



**వికారాబాద్ ప్రతినిధి జూన్ 02,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, పోలీసు సిబ్బందిచే జాతీయ గీతాలాపన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు పోలీస్ సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా, అంకితభావంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనది" అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రజారక్షణే ధ్యేయంగా, ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తూ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశ్ , పలువురు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీకి కీలక పాత్ర

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జూన్02, (ప్రజాజ్యోతి):** "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించింది. అప్పటి యూపీఏ ప్రభుత్వం, ముఖ్యంగా శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన హామీకి నిలబడి తెలంగాణను ఏర్పాటు చేసింది," అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖేడ్ పట్టణంలోని తన నివాసం వద్ద, అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను గుర్తించి, రాజకీయ నష్టాన్ని అనుసంధించుకున్నా కూడా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఆవిర్భవించచేసింది. ఈ క్రమంలో శ్రీమతి సోనియా గాంధీకి అపూర్వమైన ఘనత దక్కుతుంది," అన్నారు.ఇంకా మాట్లాడుతూ, "మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ప్రారంభమైన తెలంగాణను అప్పుల భారం మోసే స్థితికి తీసుకెళ్లిన చరిత్రను గత ప్రభుత్వమే ఏర్పరచుకుంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా ముందుకెళ్తోంది," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖేడ్ మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అందోలు, జూన్02, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జోగిపేటలో ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ శ్రేణులు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జోగిపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల జైపాల్ రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్బంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అందోల్ నియోకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ పోరాటంలో ఎందరో అమరులు అసువులు బాసారని వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ఉద్యమ ఆవశ్యకత తన భుజ స్కందాలపై వేసుకొని ఓవైపు ఉద్యమం చేస్తూనే ఆంధ్రా పాలకులను రాజకీయంగా ఎదుర్కోవడానికి ఎన్నికల్లో పోటీ చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమాన్ని నడిపించిన గొప్ప నేత కేసిఆర్ అని అన్నారు. కెసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలు కలలుగన్న తెలంగాణ సాకారమైందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీసిందని గుర్తుచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగటం లేదని, అధికారంలోకి వచ్చి కనీసం రెండు సంవత్సరాలు కూడా గడవక ముందే ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని మళ్లీ తెలంగాణ సమాజం కేసిఆర్ ను సీఎం చేయడం కోసం ఎదురు చూస్తున్నదని చెప్పారు. భవిష్యత్తు టిఆర్ఎస్ దేనిని జోస్యం చెప్పారు. తెలంగాణ అవతరణ వేడుకల కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపీపీలు రామగౌడ్, బాలయ్య, అర్జునయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ పుల్కల్ అధ్యక్షుడు విజయకుమార్, చౌటకుర్ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు బీర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజపాష, మల్లేశం, నాయికోటి అశోక్, జే. విజయ్ కుమార్, పెండ గోపాల్, రాజు, కరుణాకర్, దుర్గేష్, ఆరే సురేష్, సల్మా ఖాన్, దిలీప్ జైన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయం వెల్చాల్ గ్రామపంచాయతీ పరిధి రెపరెపలాడుతున్న త్రివర్ణ పథకం




**మోమిన్ పేట్ జూన్ 2 (ప్రజా జ్యోతి )**ఘనంగా మోమిన్ పెట్ మండల్ పరిధిలో వెల్చల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆ వారంలో జెండా ఎగరవేసిన పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డిఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ ఆవిర్భావ దినోత్సవం ఎంతో సంతోషంగా గ్రామస్తులు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పరిశుద్ధ కార్మికులు కారోబార్ గ్రామస్తులు చినులు పెద్దలు పాల్గొనడం జరిగింది

# ప్రతిభకు నగదు ప్రోత్సాహం



**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):** విద్యార్థుల జీవితాల్లో తొలి అడుగు పదవ తరగతి కీలక పాత్ర వహి స్తుందని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామారావు అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో అంతారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని వడ్డే వైష్ణవి 600ల మార్కులకు 541 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విషయం తెలిసిందే. సోమవారం స్కూల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి కి గ్రామ పెద్దల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం రూ.10,000 నగదు ప్రోత్సాహం అందించి శాలువా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కెప్టెన్ అంజన్ గౌడ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గౌతమ్, నిఖితలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, రేషన్ డీలర్ వీరాస్వామి, యువ నాయకులు తరుణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

**ఎందరో అమరవీరుల త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్**



**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్ని అన్నారు. వారి బలిదానాలను మనం ఎన్నటికీ మర్చిపోకూడదు అని ఉద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో డబుల్ రోడ్డు పనులు ప్రారంభించిన సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి

**కోట్ల నిధులతో మద్దూరు మండలం అభివృద్ధిపిఏసిఎస్ చైర్మన్ నర్సిములు**

**మద్దూర్ నుండి ఖాజీపూర్ వరకు రూ.23.10 లక్షలు**

**మద్దూర్ నుండి రేనివాట్ల వరకు రూ.30.52 లక్షలు**

**భూనిడ్ నుండి వింజమూర్ శివారు వరకు రూ.6.39 లక్షలు**






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే02:** నారాయణపేట జిల్లా మద్దూర్ నుండి ఖాజీపూర్ గ్రామానికి,మరియు మద్దూర్ నుండి రేనివాట్ల గ్రామానికి డబుల్ రోడ్డు పనులు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనమల తిరుపతిరెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో రోడ్లు నిర్వీర్యం అయ్యాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల లోపే కొడంగల్ లో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నము అన్నారు.మండలంలోని ప్రతిఒక్కరీ సమస్యలు అక్కడే పరిష్కరిస్తామన్నారు.గ్రామాలకు డబుల్ రోడ్డు మంజూరు చేసినందుకు వివిధ గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ జెడ్పీటిసి రఘుపతి రెడ్డి,రమేష్ రెడ్డి,వీరారెడ్డి, హన్మీరెడ్డి, జంగంబాబు, మల్లికార్జున్,రహీం,మద్దూర్ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప,విరేష్ గౌడ్,ఖాజీపూర్ గ్రామ అధ్యక్షుడు మహిపాల్,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# దేశభక్తి దైవభక్తి ప్రజలలో కలిగి ఉండాలి



**మోమిన్ పెట్ జూన్ 2 (ప్రజా జ్యోతి** దేశభక్తి దేవి భక్తి ప్రజల్లో కలిగి ఉండాలని పట్లోళ్ల భాగ్యమ్మ ముకుంద రెడ్డి అన్నారు మోమిన్పేట్ మండల పరిధిలోని సయ్యద్ అలీపూర్ లో ఈరామ్మ జాతర ఉత్సవాలను పట్లోళ్ల భాగ్యమ్మ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జాతర ఉత్సవాలలో అమ్మవారికి అభిషేకాలు కుంకుమార్చనలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మారం రోగింది ఆలయం లో భక్తులు వారి వారి మొక్కలను తీర్చుకున్నారు గ్రామంలో ప్రతి మహిళ బోనాలు చేసి బోనాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు భాజా భజంత్రీలతో ఆకట్టుకున్నాయి పురోహితులు అమ్మవారి అభిషేకాలు ఘనంగా జరిపారు అనంతరం అన్నప్రసాదాలు భక్తులు స్వీకరించారు ఈ యొక్క కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు రాత్రి వేళ భజనలు కీర్తనలు జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పట్లోళ్ల స్వాతి రెడ్డి పట్లోళ్ల సిద్దు పట్లోల హర్షవర్ధన్ రెడ్డి పట్లోళ్ల జగన్ రెడ్డి పట్ల వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బయటకు వెళ్లిన వ్యక్తి పుష్కరిణిలో శవమై తేలే





**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి ):** ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి మరుసటి రోజు పుష్కరిలో శవమై తేలాడు. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కాలనీకి చెందిన గాదె రఘు తండ్రి గాలయ్య వయసు 26. వృత్తి లేబర్ జూన్ 1న ఆదివారం ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్లిన రఘు సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన తన ఆచూకీ లభించలేదు. సోమవారం రఘు చెల్లెలు రమాదేవి 12:30కి స్థానిక పీఎస్ లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైది. సోమవారం చేవెళ్ల గ్రామానికి చెందిన కొందరు వెంకటేశ్వర స్వామి పుష్కరిణిలో శవం తేలు ఉన్నదని సమాచారం ఇచ్చారు. దీంతో కఠిన స్థలానికి పోలీసులు చేరుకొని చివరిని వెలికి తీశారు. పిఎస్ లో ఆదివారం రఘు మిస్సింగ్ కేసు నమోదు కావడంతో రఘు చెల్లెలు రమాదేవిని పోలీసులు ఘటన స్థలానికి పిలిచి డెడ్ బాడీని చూపించగా! చనిపోయింది తన తమ్ముడేనని రమాదేవి నిర్ధారించారని పోలీసులు తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎంపీ రఘునందన్ రావు కలిసిన బీ జెపీ నాయకులు...

**బిజెపి రాష్ట్ర నాయకులు పుర మహేష్ ముదిరాజ్**



**మనోహరాబాద్, జూన్ 0 2 ( ప్రజా జ్యోతి )** మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావును సోమవారం మనోహరాబాద్ మండల బిజెపి నాయకులు కలిశారు. సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి మండల పార్టీ విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొంది మండలంలో అత్యున్నత స్థానాలను కైవసం చేసుకునేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికే గుర్తింపు ఉంటుందని పార్టీ పదవులు దక్కుతాయని తెలిపారు.పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను అమ్మలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఎంపీ ని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేశ్వర్ ముదిరాజ్, వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి హరీష్ లేదు

### హరీష్ ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ మేకర్

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 02** గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక సమావేశంలో శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఆదివారం జగదేవపూర్ మండలం.తీగుల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హరీష్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు హరీష్ రావు ట్రబుల్ షూటర్ కాదని ట్రబుల్ మేకర్ అని ఎద్దేవా చేశారు తెలంగాణ రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచంలోని 180 దేశాల సుందరీమణులకు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు. మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియచేయడం ఏదో తప్పు అన్నట్టు హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో నీ బావమరిది కేటీఆర్ ఫార్ములా1 కార్ రేస్ నిర్వహించినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎవరు విమర్శించలేదని దాంట్లో జరిగిన కుంభకోణం గురించి మాట్లాడారని గుర్తు చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న కలహాల వల్ల హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రిగా ఉండి కూడా తన నియోజకవర్గం వర్గల్ మండలంలోని వేలూరు గ్రామంలో నిరుపేద రైతు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న, మాసాయిపేట వద్ద రైలు ప్రమాదంలో మృతి చెందిన స్కూల్ విద్యార్థులను పరామర్శించకుండా, అలాగే కొండగట్టు బస్సు ప్రమాదంలో భక్తులు మృతి చెందిన పరామర్శించకుండా కేవలం ఫామ్ హౌస్ కి పరిమితం అయినప్పుడు నీ సోయి ఎక్కడికి పోయిందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గారంటీలను అమలు చేస్తుంటే హర్షించడం పోయి విమర్శించడం హరీష్ రావుకే దక్కిందన్నారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కి వచ్చిన మెజారిటీ కీ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు బిజెపికి అమ్ముడుపోయినా సంగతి ప్రజలకు తెలుసు అన్నారు. టిఆర్ఎస్ బిజెపికి అమ్ముడుపోయిన సంగతి మీ పార్టీ ఎమ్మెల్సీ రెండు రోజుల క్రితం బహిరంగ లేఖ రాశారని గుర్తుంచుకోవాలన్నారు. తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ హరీష్ రావు సీనియర్ శాసనసభ్యులుగా సీనియర్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి కూడా స్థాయి మరిచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు హరీష్ రావు రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ ప్రభుత్వంతో మొదలై మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కిందని గుర్తు చేశారు అమరుల త్యాగాలను గుర్తించి గతంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఇచ్చిందని అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తీగుల్ గ్రామాన్ని దత్తత తీసుకొని మోసం చేసిన ఘనత నీకే దక్కిందన్నారు తెలంగాణ ఉద్యమంలో తీగుల్ ప్రజల పోరాటం మరువలేనిదని మీరు చెప్పే కల్లి బొల్లి మోసపూరిత మాటలను తీగులు ప్రజలు నమ్మక గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారాని గుర్తు చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, టి పి సి సి రాష్ట్ర లిగల్ సెల్ నాయకులు గోపాలరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి, తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి,

సంతోష్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్, శాంతం స్వామి,

నాయకులు నాయకం శ్రీనివాస్, కొత్తపేట రామ్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, అరికెల స్వామి, గౌరవ స్వామి, నాయిని వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

## మహేంద్ర కార్మిక సంఘ ఎన్నికల మీటింగ్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఐఎన్ టియూసి అధ్యక్షులు యన్.గిరిధర్ రెడ్డి

### కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టియూసి అధ్యక్షుడు బి.జనక్ ప్రసాద్

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం. ఉజ్వల్ రెడ్డి





**జహీరాబాద్ జూన్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర పరిశ్రమలో జూన్ 05 న ఎన్నికలు ఉండడంతో ఐఎన్ టియూసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల గేట్ మీటింగ్ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేంద్ర కార్మిక సంఘ ఎన్నికల గేటు మీటింగ్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఐ ఎన్ టియూసి అధ్యక్షులు యన్.గిరిధర్ రెడ్డి కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐఎన్ టి యూసి అధ్యక్షుడు బి.జనక్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేంద్ర మహేంద్ర కార్మికలను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సీనియర్ నాయకులు సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఐఎన్ టియూసి అధ్యక్షుడు బి.జనక్.ప్రసాద్ ని భారీ మెజారిటీ తో గెలుపించండి,కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేసి కార్మికుల పక్షాన ఉంటా మన్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్మికుల కోసం నిరంతరం అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టియూసి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, యం ఆర్ ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షుడు పెద్ద గోల్ల.శేఖర్, కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షుడు రాంలింగా రెడ్డి,నర్సింహారెడ్డి, మనోజ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఐ ఎన్ టియూసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గుండారెడ్డి, ఎంఎం ఐఎన్ టియూసి సెక్రటరీ శివకుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ్వంపేట మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 02** శివ్వంపేట మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.అందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ఎమ్మార్వో కమలాద్రి చారి,మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ బుచ్చ నాయక్,గ్రంథాలయం వద్ద అర్చన,వివిధ కార్యాలయలా వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ శివ్వంపేట లోని గాంధీజీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,దొంతి ఎల్ఐసి శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచల గౌడ్,వంజరి కొండల్, తుమ్మల సంతోష్,బాసంపల్లి రామా గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,ముత్యాలు,శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### -తహసిల్దార్ బాల లక్ష్మి




**వెల్దుర్తి జూన్ 2 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాకలెక్టర్ ఆదేశాను సారం జూన్ 3 వ తేదీ నుండి 20 తేదీ వరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తాసిల్దార్ బాల లక్ష్మి మీడియా సమావేశంలో తెలిపారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సు నాడు భూమి కి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు, సంబంధిత పత్రాలతో రెవెన్యూ అధికారులకు నివేదించినట్లైతే, అట్టి అర్జిని పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారించుటకు తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గ్రామ స్థాయి అధికారులు, ఆయా గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు.

## జీలుగు విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలు




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద జీలుగు విత్తనాల కోసం మండల రైతులు బారులు తీరారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో కేంద్రం వద్దకు వచ్చి రైతులు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు.

## నేటి నుండి జిల్లాలో రెవెన్యూ సదస్సులు



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 02(ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి తేదీ:03.06.2025 నుండి 20.06.2025 వరకు ప్రతి మండలంలో తాసిల్దార్ తోపాటు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని భూభారతి చట్టం అనుసారం దరఖాస్తులను తక్షణమే పరిష్కరించబడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమస్యలు గల రైతులు తమ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున దరఖాస్తులను అందించినట్లయితే పరిష్కరించడానికి వీలుంటుందని తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న రైతులు అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పురపాలక సంఘం ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** పరిగి పురపాలక సంఘం లో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పట్టణ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2 జూన్ 2025 నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళికలో పాలు పంచుకునేందుకు, ఒక మార్పు - అభివృధికి మలుపు నినాదంతో పట్టణంలో ఎంచుకున్న పారిశుధ్య, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ది, వన మహోత్సవం తోపాటు మెప్మా చేపట్టిన కార్యకమాలలో భాగస్వామ్యం లో భాగంగా మనసా, వాచా, కర్మన నావంతు మున్సిపల్ అభివృధికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ జూన్ 02 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడుమండల పరిధిలోని శివారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన (నియోజకవర్గంలో మొట్టమొదటిది) ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ప్రభుత్వానికి,ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను,ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు.66 గజాల స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ.5లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,నియోజకవర్గ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన పి.ఎస్.సి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లై ఓవర్ త్వరలో ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు.గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణము పనులు పూర్తయిన సందర్భంగా ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...ఔటర్ రింగ్ రోడ్కు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ)లో భాగంగాఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిల్పా లే-ఔట్ స్టేజ్ 2 ఫ్లైఓవర్ లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు తుది దశలో ఉన్నాయి అని, అతి త్వరలో ప్రారంభోత్సవం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఫ్లై ఓవర్ మొత్తం పొడవు 816 మీటర్లు, వెడల్పు 24 మీటర్ల తో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.శిల్పా లే-ఔట్ స్టేజ్ 2 ఫ్లైఓవర్ వలన గచ్చిబౌలి జంక్షన్ లో రద్దీ తగ్గునని మరియు హైటెక్ సిటీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లకు మధ్య మంచి వారధిగా నిలుస్తుంది అని,అదేవిధంగా ఐటి హబ్ హైటెక్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు, రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో ,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినది అని , రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ప్రాంతాల్లో పూర్తి చేసుకొని రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఐటీ ఉద్యోగులు కొరకు చేస్తున్న కృషి త్వరలో ఫలించబడుతుంది అని,ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఔటర్ రోడ్డు కు వెళ్ళడానికి సులబతరం అవుతుంది అని,ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, ట్రాఫిక్ తగ్గి,సమయం,వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిదంగా

మెరుగైన జీవన ప్రమాణాల కోసం,ట్రాఫిక్ రహిత సమాజం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది అని,ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగం,అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసితున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ ఆర్ డి పి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం పనిచేస్తుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు డి ఈ హరీష్, ఏ ఈ శివ కృష్ణ ట్రాఫిక్ సి ఐ సురేష్ నాయకులు గణేష్ ముదిరాజు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జంగయ్య యాదవ్,సత్యనారాయణ, చాంద్ పాషా,శశాంక్, గణపతి,బస్వరాజు,ఖాసీం, ప్రభాకర్ రెడ్డి,నగేష్, బాబు, రాజేందర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### భూభారతి చట్టంపై అధికారులకు అవగాహన

### ఆర్డిఓ జయచంద్ర రెడ్డి..




**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 2** రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్నాయని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 3, నుండి 20 వరకు తూప్రాన్ డివిజన్ పరిధిలోని, తూప్రాన్ మండలం లో మల్కాపూర్, కోనయపల్లి , మనోహరాబాద్ మండలంలో పోతారం, మాసాయిపేట మండలంలో పోతంషెట్టిపల్లి, నార్సింగి మండలంలో భీంరావుపల్లి, వెల్దుర్తి మండలం లో ధర్మారం, పెద్దాపూర్ గ్రామాలలో, చేగుంట మండలంలో చందాయిపేట్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని, గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి ఇదొక సువర్ణ అవకాశమని, దీనిని ప్రజలు , రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు తెలిపారు.ఇందులో భాగమే మున్సిపల్ కార్యాలయం లో డివిజన్ రెవెన్యూ సిబ్బందికి రెవెన్యూ సదస్సులు, భూ భారతి చట్టం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సుల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని, వచ్చే దరఖాస్తు దారులకు వారి భూ సమస్య తెలుసుకొని పరిష్కారం చేయాలని, ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తాగు నీరు, తగినన్ని కుర్చీలు, టోకెన్ లు పద్ధతిలో వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని డివిజన్ రెవెన్యూ సిబ్బంది కీ ఆదేశించారు, అలాగే భూభారతి చట్టాలు, సెక్షన్లు నిబంధనలను మరోసారి డివిజన్ పరిధిలోని వివిధ స్థాయి రెవెన్యూ సిబ్బందికి ఆయన విస్తృత అవగాహన కల్పించారు. ఇందులో తూప్రాన్ డివిజన్ లోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ వల్లే కల సాకారం

### దుబ్బాక నియోజకవర్గం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దౌల్తాబాద్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** 125 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ పట్టణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర సాధన నిరీక్షనకు కాంగ్రెస్ పార్టీ తెరదించిందని పేర్కొన్నారు.ఎన్నో ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఆశయాలకు తెలంగాణ ద్వారా న్యాయం జరిగిందని చెప్పారు. రాష్ట్రం పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ పాలన సాగుతోందని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం బాటలో పయనిస్తోందని చెప్పారు.అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్ల సిద్ధాంతంతో పాలన సాగుతోందన్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సంకల్పమన్న శ్రీనివాస్ రెడ్డి శాస్త్రీయ కులగణన, బీసీలకు 42% రిజర్వేషన్లు ఇందులో భాగంగా చేపట్టినవేనని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణతో దేశానికే మార్గదర్శకంగా తెలంగాణ నిలిచిందని. దేశవ్యాప్తంగా కుల సర్వే జరగాలన్నది రాహుల్ గాంధీ ఆకాంక్ష అని చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 65,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, కర్నాల శ్రీనివాస్ రావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,సూరంపల్లి ప్రవీణ్, పడాల మల్లేశం,మల్లారెడ్డి,సంపత్ రెడ్డి,బాల్ శేఖర్ రెడ్డి,డాకోళ్ళ ఆంజనేయులు గౌడ్,యేసు, అమరేందర్ రెడ్డి,నల్క మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలు నెరవేర్చేది బిజెపి పార్టీ మాత్రమే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు భాష

### బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు అమరుల కలల్ని సాకారం చేసే పార్టీ కేవలం బిజెపి మాత్రమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు భాష అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు జరుపల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరేశారు. నాడు ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం అసువులొడ్డిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కొప్పు భాష మాట్లాడారు. పదేళ్లుగా తెరాస, 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెట్టి కల్లబొల్లి మాటలతో మాయ చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటిసిలు, ఎంపీపీలు లేకపోవడంతో ప్రజలు తమ సమస్యల్ని ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొందన్నారు. నేటికీ కూడా పింఛన్లు, రేషన్ కార్డులు, పేదింటి పెళ్లిలకు ఇస్తామన్నా తులం బంగారం కూడా రాలేదని విమర్శించారు. ప్రజల కోసం ప్రభుత్వాలు ఉండాలని, పాలకులు ఉండాలని, రాజకీయ నాయకులు ఉండాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రానుందన్నారు. కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రెడ్డి,

విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, యువ మోర్చా, బీసీ మోర్చా అధ్యక్షులు బూతరాజు నాగరాజు, పల్లపు నరేష్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి...

**నర్వ జూన్ - 02 ప్రజా జ్యోతి :** నారాయణ పేట జిల్లా నర్వ మండల పరిది లోని నాగిరెడ్డి పల్లి,బెక్కర్ పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం భూమి పూజ చేశారు.అనంతరం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పం తో పని చేస్తుందని,మక్తల్ నియోజకవర్గం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు పైసలు కూడా లబ్ధిదారులు ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడికి గాని,మధ్య దళారులకి గాని ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇది పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు.ఇప్పటి వరకు పేదలకు ఇల్లు ఇచ్చిన ఏ పార్టీ అయినా ఉంది అంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ అని కితాబునిచ్చారు.అప్పటికైనా, ఇప్పటికైనా, ఎప్పటికైనా పేదోడికి అండదండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్,జిల్లా నాయకులు కృష్ణా రెడ్డి,శరణప్ప,శ్రీనివాస్ రెడ్డి,వివేకవర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సాముచిత స్థానం

### ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఉద్యమకారులను విస్మరించి అవమానించారని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన 11ఏళ్ల తర్వాత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటి సరిగా ఉద్యమకారులను సన్మానించినట్లు, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. అనంతరం సన్మానం పొందిన ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నేత మండ్ల దేవన్ననాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్థూపం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఉద్యమకారులను సన్మానించడం పట్ల దేవన్ననాయుడు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ అప్పటి పిసిసి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు మాట కట్టుబడి ఉన్నారని దేవన్న నాయుడు గుర్తు చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలము,

రాజీవ యువ వికాస్ లో ఉద్యమకారులకు ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రతి ఉద్యమకారులను ఆదుకుంటామని,

ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఎమ్మెల్యే మెఘారెడ్డి స్పష్టం చేయడం పట్ల దేవన్న నాయుడు ఎమ్మెల్యేకు ఉద్యమకారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అభ్యుదయ రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన మూల విత్తనాలను సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. వరి కెఎన్ఎమ్ 1638 రకం మూల విత్తనాలను ఒక్కో గ్రామంలో ఎంపిక చేసిన ఇద్దరు లేదా ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ శాఖ సహకారంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, మర్పల్లి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్ బాబు ప్రొఫెసర్ శ్రీనివాస్ రావు మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఏఈఓ లు పాల్గొన్నారు.

# కెసిఆర్ కృషి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు...

### ఘనంగా సొసైటీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరణ...

### సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి.

**తొగుట జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మండలంలోని సొసైటీ కార్యాలయం ముందు జాతీయ జెండాను చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రజలకు రావలసిన నీళ్ళు,నిధులు, నియామకాలను అందించకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. తెలంగాణ అన్యాయానికి గురికావద్దు అంటే తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకోవాలని సంకల్పంతో ఆనాడు మహా సంకల్పంతో ప్రజలందరూ పెద్ద ఎత్తున ముందుకు సాగారని గుర్తు చేశారు.2001 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సకల జనుల సమ్మెతో పాటు పెన్ డౌన్, వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని 2014లో ప్రకటించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో వెనక్కి తిరగకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.రైతుల సంక్షేమానికి గత ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంటుతో పాటు, భారీ రిజర్వాయర్లు నిర్మించి సాగునీరు అందించడం



జరిగిందని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్ నారాయణ రెడ్డి, సీఈఓ గంగారెడ్డి సిబ్బంది చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని



**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని తదుపరి అయోధ్య నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్ కమిటీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి ,బలవంత్ రెడ్డి ,వీరారెడ్డి ,పెద్ది మల్లేశం ,మురళి ,నాగేష్ ,నార్లకంటి ప్రతాప్ ,పెద్దింటి సాయిలు ,చిత్తారి ,పద్మా రెడ్డి, వాని,అంజయ్య, వీరేశం,సింహాద్రి, పాపయ్య, క్రాంతి,మహేష్, శ్రవణ్, మూర్తి,ఈశ్వర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..



**తుప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 2** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ప్రధాన రహదారి గుండా వివిధ శాఖల మహిళ అధికారులు, మహిళా సంఘాలు కలసి జాతీయ జెండాలతో జై తెలంగాణ, జై జై తెలంగాణ, అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



**రేగోడ్ జూన్ 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సొంతింటి కలను నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తుంది ప్రతి ఒక్క నిరుపేద సొంతింటి కలను సొంతం చేసుకోవాలని ఎన్నో వ్యయప్రయాసాలు పడుతుంటారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మధ్యతరగతి కుటుంబాలు లాభం చేకూరుతుందని అధికారులు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అరుణ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్, నాల్చేర్వు రాధా కిషన్, మండల డీలర్ల అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి శివకుమార్ ,సతీష్ గౌడ్ ,గువ్వల రమేష్ ,వజ్ర చందర్, గొల్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# సాహిత్య పరిజ్ఞానంపై యువత దృష్టి సారించాలి

### రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం



**అలంపూర్ మండలం,జూన్,02(ప్రజా జ్యోతి) :** సాహిత్యం, కళలు సమాజ చైతన్యానికి దోహదపడతాయని అలాంటి సాహిత్య పరిజ్ఞానాన్ని నేటి యువత పెంపొందించుకోవాలని కవులు, రచయితలు తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామీణ కళలు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి నాగేశ్వర చారి “అవిశ్రాంతం” శీర్షికతో కవితలను చదివి వినిపించారు. నిరీక్షణకు కాలం చెల్లిందన్నారు. కాల గతిలో మార్పులు సహజమన్నారు. రాజకీయ నిర్ణయం లేనిది ఏ పని జరగడం లేదన్నారు. మనిషి మనుగడకు కర్తవ్యాన్ని నిర్దేశించుకుని సామాజిక తెలంగాణకు ముందుకు సాగాలన్నారు. గద్వాల కిషోర్ కుమార్ తన కవితలను వినిపిస్తూ... మన చరిత్రను మరిచిపోతే భవిష్యత్తు తరాలకు ఏమి సందేశం ఇవ్వలేమన్నారు. మేధావుల ఆలోచన, అనుభవాలు, మహనీయుల మాటలు ఆకలింపు చేసుకుని విజ్ఞాన సంపాదన యువత సాధించుకోవాలన్నారు. రిటైర్డ్ తెలుగు పండితులు వెంకట్రామయ్య శెట్టి “తెలంగాణ ఉద్యమం” పైన తన కవితలను వినిపిస్తూ... నీళ్లు, నిధులు, నియామకాలను ఆయుధాలుగా మలుచుకొని తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని గుర్తు చేశారు. ఉద్యమ కాలంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అల్లంపూర్ సభలో పాల్గొన్న సందర్భాన్ని తెలియజేశారు. ఉపాధ్యాయులు మాబు సాబ్ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర గురించి కవితలను వినిపిస్తూ... తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం సాధనలో కవులు కళాకారుల పాత్ర ఎంతో ఉందన్నారు. శ్రమ అందరిదైతే సంపద మనది కాదన్నారు. గల్లీలో గీతమై, పల్లెల్లో పద్యమై సాగిన తెలంగాణ పాటలు గోరేటి వెంకన్న, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, వట్టికోట, దాసరి శ్రీనివాసులు, ఇమ్మడి గోవిందు ఒంటి కవులను గుర్తు చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న “ఎప్పుడు మారునో మా బ్రతుకులు”... అనే శీర్షికన కవితలు వినిపించారు. అమ్మ తెలంగాణ తల్లి నీవు వస్తే మా బ్రతుకులు మారుతాయి అనుకున్నాము. మేము కన్న కలలు నీటి మీద రాతలు అయినాయి. నాయకుల పలుకులు చలనం లేని శిల్పాలు. మానవాళికి కడుపు నింపే రైతన్న సమస్యలు తీరక ఏ దారి లేక గోదారిలో తనువు చాలించిన అంశాలను వివరించారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రముఖ రచయిత డాక్టరు వీరాచారి “మా ఊర్లో అర్ధరాత్రి సూర్యులు”... అనే శీర్షికన పొగాకు రైతుల పైన కవితలు వినిపించారు. అవసరాలు ఆశలు పెరిగాయి. వాణిజ్య పంటల జోరు పెరిగింది. మనిషి సరుకై పోయాక మార్కెట్లో విలువలు ఏముంటాయి. పొగాకు నేల తల్లికి మణిహారంలో మా ఊరు చుట్టూ ఉన్న పొలాల్లో విస్తరించింది. పారిశ్రామికవేత్తలకు ఇంధనం పొగాకు పంట. ఉత్పత్తితోపాటు వినియోగదారుని ఊపిరి కూడా తీస్తుందని కవితలు వినిపించారు. మిత్ర సందేశంలో భాగంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి కవులు కళాకారుల పాత్ర విలువైనది అన్నారు. అమరవీరుల బలిదానాలతో తెలంగాణ సాధించుకున్నామన్నారు. రాష్ట్రంలో సాధించుకోవాల్సిన లక్ష్యాలు ఉన్నాయని, అందుకోసం కృషి చేయాలి అన్నారు. కవి సమ్మేళనం కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న “సాహితీ లోకమా ఎటువైపు నీ పయనం”, “విశ్వ మానవ వీణ పైన విష నిషాదం ధ్వనిస్తుంటే” అనే పాటలను ఆలపించారు. ప్రముఖ కవి రచయిత డాక్టర్ వీరాచారి అధ్యక్షతన కవి సమ్మేళనం కొనసాగింది. కార్యక్రమంలో విద్యార్థు యువకులు కవులు పాల్గొన్నారు.

## కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు



**గద్వాల జూన్ 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు జాతీయ పథకాన్ని ఎగరవేశారు.అనంతరం స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,రాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందని,అంటే నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట పలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థి విద్యార్థులకు పెన్స్ బహుమతిగా అందజేశారు.అనంతరం స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు జూన్ 6వ,తేదీ నుంచి 11 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బడి బయట ఉన్న విద్యార్థి విద్యార్థులను తప్పకుండా గా బడిలోనే ఉండే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఏ యొక్క విద్యార్థిని కూడా పత్తి పొలాలకు పంపించకూడదని అన్నారు.కేటి దొడ్డి మండలంలో కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం రిజల్ట్ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.తోటి విద్యార్థులను అభినందించారు.రాబోయే విద్యా సంవత్సరంలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించి,ఈసారి గద్వాల్ జిల్లాలో కొండాపురం యొక్క పాఠశాల వినబడాలని తోటి విద్యార్థులకు సూచన చేశారు.పాఠశాల ఆవరణంలో అసంస్కృతిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు హెచ్చరించారు.ఆదివారం సోషల్ మీడియాలో,దిన పత్రికలలో వచ్చినటువంటి వార్త పైనా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈసారి ఎవరిని కూడా వదలబోమని ఎస్పీ కి,ఎస్ఐ కి ఫిర్యాదు చేస్తామని మందుబాబులకు హెచ్చరిక జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు సీ ఆర్ పి ఎఫ్ యుగంధర్ పాపయ్య ఉపాధ్యాయుల బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏండ్ల శ్రీ పెద్దమ్మ గుడి కళ నెరవేరిన వేల....

### గజ్వేల్ లో శ్రీ పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ..



**గజ్వేల్ జూన్ 02 (ప్రజా జ్యోతి)**ఎన్నో ఏండ్లుగా ఎదిరిచూస్తున్న గజ్వేల్ లో ముదిరాజ్ ల కుల దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం భూమి పూజ ఉదయం ఎర్రకుంట సమీపంలో వేదంపండితులు ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెసు ప్రతినిధులతో వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రభుత్వం నుంచి గుడికి కావలసిన నిదులు సమకూర్చుతమనిహమి ఇచ్చారు. అలాగే బిర్ యస్ నుంచి యమ్ యల్ సి యాదవరెడ్డి , మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు , బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు,మరియు బిజెపి,బిర్ యస్ ,కాంగ్రెస్ పార్టీల నాయకులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ నరెందర్ రెడ్డి ,సర్దార్ ఖాన్ ,ఆత్మకమిటి చైర్మన్ మల్లారెడ్డి,నాయిని యాదగిరి , గాడిపల్లి బాస్కర్,సుఖేందర్ రెడ్డి ,మొనగారి రాజు , స్థానిక అన్ని కులసంఘాల నాయకులు మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, గుంటుకు రాజు,పిట్ల ఆంజనేయులు, చింతకుమార్ ,గుంటుకు మల్లేశం,కాశమైనబిక్షపతి,మామిండ్ల నాగు,గుంటుకు బిక్షపతి,గుంటుకు రవి,గుంటుకు మహేష్ ,గుంటుకు యాదగిరి, తలారి వెంకటి ,చిక్కుడు ప్రసాద్ ,గుంటుకు రామసామి,కాళ్ళసాయి,పిట్లనరేష్ ,బాకి శ్రీనివాస్, అడప రాజు,జంగంసుధాకర్, గుళ్ళరాజు,కాళ్ళయాదగిరి,చిక్కుడు రాములు ,సాయి,పిట్ల నాగరాజు ,బాకీ సామి,పిట్ల బిక్షపతి, చింత వెంకటేష్, గడీల సంజయ్ ,అంతని మల్లేశం,కాశమైన ఈశ్వర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగం కానివ్వవద్దు

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి

### జాతీయ జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** ఎందరో బలిదానాలు కేసీఆర్ పోరాటం ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగంకానీవద్దని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం యాదవ్ నగర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్లు కేసీఆర్ పాలనలో దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అని ఆయన తెలిపారు. అని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పదేండ్లు కేసీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం కొచ్చి ఏడాదినరలో అని వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం జరిగిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టకుండా కలయాపన చేయడం జరుగుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ వాదులు అందరూ ఏకమై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ఒక బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నెరవేరుస్తుందని ఈ విషయాన్ని మనం ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తకు ఉందని అందుకు అనుగుణంగానే ప్రతి కార్యకర్త ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి.నరసింహ గౌడ్, కె.రాజేష్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు ఏ.మహిపాల్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంతు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆసిరెడ్డి,మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, జగ్గాలి రాములు, మొగిలప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడిగండ్ల నర్సిరెడ్డి,జి నరసింహారెడ్డి, జుట్ల శంకర్,మామిళ్ళ అమ్రేష్,శివారెడ్డి,ఉప్పరి రఘు, సురేష్ ,వన్నెకారి రాజు,బండారి ఆనంద్,ఎలిగండ్ల బాలప్ప, మారుతి గౌడ్,పూజారి కురుమయ్య,తిరుపతయ్య, సాదిక్, సత్యనారాయణ గౌడ్,శ్రీధర్,కురువ నరసింహులు, అశోక్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రావణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి, నరసింహయాదవ్,సత్య రెడ్డి,జయరాం రెడ్డి, మన్నన్,ఎన్.బి నాయుడు,అంజనేయులు,కృష్ణ యాదవ్,వెంకటేష్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగరవేసిన జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ భరతమాత, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, గాంధీజీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర గీత ఆలాపన చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులను స్మరిస్తూ 2 నిముషాలు మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర ఎందరో యువకుల మహనీయుల ప్రాణ త్యాగాలతో ఏర్పడినది ఈ గొప్ప తెలంగాణ రాష్ట్రమన్నారు. ఆ పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లపుడు ఉంది అని అన్నారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని మణికంఠ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు హన్మంత్, గౌడి బాలిరెడ్డి, రామన్ గౌడ్, శ్రీను, కార్యకర్తలు భీమేష్, శివ, శివలింగం, ఉమేష్, పర్శరాములు, నర్సిములు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### :జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్02:** నారాయణపేట జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ,ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు,ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో తెలంగాణ ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూల మాలలు వేసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వందేమాతరం అనంతరం ఎమ్మెల్యే వాటికి శ్రీహరి జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి సత్కరిస్తామని అయినా హామీ ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమం సమయంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులందరినీ ఎంతమంది ఉంటే అంతమందికి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు.

తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో ఉద్యమకారుల పాత్ర కీయాశీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినటువంటి ఉద్యమకారులు జి. నీలప్ప ముదిరాజును ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) రేగోడు:**మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన రేగోళ్ల కార్యదర్శి అరుణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ దఏఈ నందకిషోర్ వైస్ చైర్మన్ నాలు చెరువు రాధాకిషన్, వండర్లా డీలర్ల అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్ మాజీ సర్పంచ్ నరసింహులు ఎంపిటిసి నరసింహులు సతీష్ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ లింకేజి, స్త్రీ నిది కింద చెక్కులను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి



**మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు 130 మహిళా సంఘాలకు బ్యాంక్ లీకేజి కింద 10 కోట్ల రుణ మంజూరు చెక్కును పంపిణీ చేశారు. స్త్రీ నిధి ద్వారా 212 మంది మహిళా సంఘాల సభ్యులైన లబ్దిదారులకు 5 కోట్ల రుణం మంజూరు చెక్కును మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోఏం ఎల్ ఏలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధు సూధన్‌రెడ్డి, అనిరుధ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. ధరవత్ జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, డి.అర్.డి.ఓ నర్సింహులు, ఎల్.డి.ఎం. వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి అడ్వాన్స్ లో మెరిసిన పులికల్ విద్యార్థి

**ఆల్ ఇండియా ర్యాంక్ 3877**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02:** అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పులికల్ గ్రామ వాస్తవ్యులు నరసింహ సార్ కుమారుడు గాండ్ల అనిరుద్ సోమవారం వెలువడిన ఐఐటీ అడ్వాన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంక్ 3877,ఓబీసీ క్యాటగిరి లో 714ర్యాంక్ సాధించినందుకు నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎన్,టి,ఎస్ ఎఫ్,అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ టిటి యు ప్రెసిడెంట్ బుచన్న,ప్రధాన కార్యదర్శి మేడికొండ ఈశ్వర్ ఉపాధ్యాయులు రాజు,ఈదన్న,రాజు సాగర్,చంద్రశేఖర్, శ్రీనివాసులు,బాలకృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు-అభివృద్ధి పథంలో జిల్లా పయనం

**సమగ్ర అభివృద్ధికి నాంది కొత్త తెలంగాణ రూపురేఖల దిశగా ప్రజా ప్రభుత్వం**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ పరవళ్లు మెమెంటోలతో విద్యార్థులకు ప్రభుత్వం గౌరవం**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి**





**గద్వాల జూన్02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు)ఎ.పి.జితేందర్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండేళ్లు పూర్తయిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన నడిగడ్డ వాస్తవ్యులు పాస్యం సర్వ రెడ్డి,కొట్టం వేణుగోపాల్ గార్లతో పాటు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో వికసిస్తూ దేశ దృష్టిని ఆకర్షించుతోందని గర్వంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలు, ఉద్యమకారులు,స్వరాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రణామాలు తెలిపారు. తెలంగాణను భారతదేశంలోను,ప్రపంచస్థాయిలోను అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047" విజన్‌తో ముందుకు సాగుతోందని తెలిపారు. ఆర్థిక,సామాజిక,పరిపాలనా రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించారని తెలిపారు. పేదల సంక్షేమం,సమగ్ర పాలసీలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పారదర్శక పాలన కీలక అంశాలుగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్,గ్రీన్ ఎనర్జీ,ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్, టూరిజం పాలసీలను రూపొందించిందని తెలిపారు. ఈ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు భగవద్గీత వలె మార్గదర్శకమై,రాష్ట్ర రూపురేఖలను మార్చే శక్తి కలిగి ఉందని తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రారంభించిందని తెలిపారు .జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 1 కోటి 84 లక్షల 20 వేల మంది మహిళలు ప్రయోజనం పొందగా,దీనివల్ల 66 కోట్లు 45 లక్షల 16 వేల 200 రూపాయల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా చేశారని తెలిపారు. 500 వంటగ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 95 వేల 42 మందికి లబ్ధి కలగడంతో,ప్రభుత్వం 8 కోట్లు 2 లక్షల 57 వేల రూపాయల సబ్సిడీ అందించిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద 81,121 కుటుంబాలకు సంబంధించిన 9 లక్షల 43 వేల 949 జీరో బిల్లులపై 24 కోట్లు 39 లక్షల 12 వేల రూపాయల సబ్సిడీ చెల్లించిందని తెలిపారు. మహిళల ఆర్థిక సుస్థిరత కోసం విద్యుత్ ప్లాంట్లు,పెట్రోలు బంకులు,మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లు ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వగా, ఇప్పటివరకు 150 బస్సులు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. దేశ వ్యవసాయ చరిత్రలో ఒక మైలురాయిగా,ప్రభుత్వంలోకి వచ్చి కేవలం 8 నెలల్లో 25 లక్షల 35 వేల 964 రైతులకు 20,617 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల జిల్లాలో 58,113 రైతులకు 513 కోట్లు 99 లక్షలు మాఫీ చేశారు. రైతు భరోసా పథకంలో ఎకరానికి 12,000 సహాయం అందిస్తున్నారని తెలిపారు.

# ప్రజా పాలనలో జిల్లా సమగ్ర అభివృద్ధి

**రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి.**

**పేటలో అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్02:** ప్రజాపాలనలోనే నారాయణపేట జిల్లా అన్ని రంగాల అభివృద్ధి సాధిస్తోందని, జిల్లా సర్వతోముఖాభివృద్ధి కి మనమంతా కంకణ బద్దులు కావాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆర్. గుర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శీ%గ్వర్, గ్రంథాల సంస్థల జిల్లా చైర్మన్ వార్ల విజయకుమార్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గుర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనూ, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైసింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించిన విషయాన్ని ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయని పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ గ్రీన్ ఎనర్జీ పాలసీ ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని చెప్పారు. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు ఒక భగవద్గీత అని, ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**ఆడబిడ్డలకు అండదండలు**

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 500 రూపాయలకే వంటగ సరఫరా 25 విద్యుత్ సరఫరా ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో పాటు సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇండ్ల పథకం

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనవరి 26న పైలెట్ గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని, ఇప్పుడు రెండో దశలో నారాయణ పేట పట్టణంలో 347 మంది లబ్దిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. మంజూరీ పత్రాలను అందుకున్న లబ్దిదారులంతా వెంటనే తమ తమ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవాలని కలెక్టర్ సూచించారు. హౌసింగ్ అధికారులు మీ వద్దకు వచ్చి మీ మీ స్థలాల్లో మార్కింగ్ ఇస్తారని, బేస్మెంట్ స్థాయిలో లక్ష రూపాయలు ఇస్తారని, తర్వాత రూఫ్ లెవెల్, ఆ తర్వాత ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర జిల్లాలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మన జిల్లాలోనూ నిర్మాణాలు ప్రారంభించకపోతే వెనక బడి పోతామని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని ఆమె సూచించారు. లబ్దిదారులందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు పట్టణాలలో అమలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని యనమ ప్రాతిపదికన విభజించి లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆమె చెప్పారు. పట్టణానికి 450 ఇండ్లు అలాట్ అయ్యాయని, ప్రస్తుతానికి 347 మంది లబ్దిదారులకు మంజూరీ పత్రాలను ఇస్తున్నామన్నారు. మొదటగా సొంత జాగా ఉన్న వారికి ఇండ్లు ఇస్తారని, సొంత జాగా లేని వారికి కూడా తర్వాత ఇస్తారని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.




ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా మరే రాష్ట్రంలో లేదని ఆమె స్పష్టం చేశారు. గత పదేళ్లుగా ప్రజలు ఇండ్లు, రేషన్ కార్డులు కోసం ఎదురు చేశారని, ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇండ్లతోపాటు అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేస్తుందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలోనే ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. ఇక సన్న బియ్యం పథకం గురించి హామీ ఇవ్వకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇదో గొప్ప నిర్ణయం అన్నారామె. రేవంతన్న మన జిల్లా వాసి అని, ఇక్కడి నుంచే సీఎం అయ్యారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కొంత జాప్యం ఏర్పడిన పథకాల అమలు కొనసాగుతుందన్నారు. వచ్చిన పథకం గురించి ఎవ్వరూ చెప్పరని, రాని దాని గురించి ఎక్కువ అడుగుతారని ఆమె వ్యాఖ్యానించారు. మీ కోసం ఇంత చేస్తున్న ప్రభుత్వం పై, సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే లపై ప్రజల ఆశీర్వాదం ఉండాలని ఆమె కోరారు.

**రెండు వారాలు ఇబ్బందులు తప్పవు**

నారాయణపేట జిల్లా ఆసుపత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో తప్పని పరిస్థితిలో మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలకు మార్చడం జరిగిందని, ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి కోరారు. వర్షాల కారణంగా పాత ఆసుపత్రిలో ఏదైనా ప్రమాదం జరిగితే చాలా నష్టం కలిగే అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రిని మెడికల్ కళాశాల లోకి మార్చడం జరిగిందని తెలిపారు. పాత ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో ఉండేది కాదని, ఇప్పుడు కొత్త మెడికల్ కళాశాల లోకి మార్చిన ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులోకి వస్తుందని ఆమె హామీ ఇచ్చారు. అదొక మెడికల్ హబ్ గా మారుతుందని ఆమె తెలిపారు. అయితే ఆర్టీసీ బస్సులను మెడికల్ కళాశాల లోపలికి వెళ్ళే విధంగా డిపో అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కొన%శీ%గేరి హనుమంతు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సుధాకర్, బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మక్తల్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**






మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపాలిటీ, మండల పరిషత్,జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ, తాసిల్దార్ కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,ఎంపీడీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,తాసిల్దార్ సతీష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేస్తున్నటువంటి పోరాటాన్ని చూసి ఆనాడు ఎంతో కష్టసాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి సోనియా గాంధీని మనం చిరకాలం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, మున్సిపల్, ఎంపీడీవో, తహసిల్దార్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలి

**ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ**

చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి): దళిత విద్యార్థినీ విద్యార్థులు.. బాత్‌రూమ్‌లు కడగాలని, తరగతి గదులు, హాస్టల్ రూములు శుభ్రం చేసుకోవాలంటూ దళిత విద్యార్థులను కించపరుస్తూ మాట్లాడిన గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా బాధాకరమన్నారు. దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా.. వారేమైనా రాజులా అన్నట్టు వెటకారంగా మాట్లాడటం విద్యార్థులను అవమానించడమేనని అన్నారు. అలుగు వర్షిణి తమ ఆఫీసు బాత్‌రూమ్‌లను వారే కడుక్కుంటున్నారా, ఆఫీసు రూములను వారే ఊడ్చుకుంటున్నారా.. అని ప్రశ్నించారు. ఒక ఐఏఎస్ అధికారి విద్యార్థి లోకాన్ని అవమానించడం శోచనీయమన్నారు. తల్లి లాంటి స్థానంలో ఉండి పిల్లల క్షేమాన్ని చూడాల్సింది పోయి అవహేళన చేస్తూ మాట్లాడినటువంటి మాటలను తీవ్రంగా ఖండిస్తూ పిల్లలకు వారి తల్లిదండ్రులకు



వెంటనే క్షమాపణలు చెప్పాలని తన పదవికి రాజీనామా చేయాలని లేకపోతే ప్రభుత్వమే కలగజేసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# అండర్ 23 క్రికెట్ జట్టుకు నాగర్ కర్నూల్ క్రీడాకారులు

**ప్రాబబుల్స్‌లో ఏడుగురు ఎంపిక**



నాగర్ కర్నూల్, జూన్ 02 ప్రజా జ్యోతి: మహబూబ్ నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అండర్ 23 క్రికెట్ జట్టుకు నిర్వహించిన ప్రాబబుల్స్ లో ఏడుగురు ఎంపిక అయినట్లు నాగర్ కర్నూల్ ఇన్చార్జిలు మొహమ్మద్ మోసిన్, సతీష్ లు తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికకు గాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో లీగ్ మ్యాచ్ లు నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలోని ఇతర జిల్లాల జట్ల మధ్య నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచినవారిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జట్టు కోసం నిర్వహించిన ప్రాబబుల్స్ లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు నుంచి ఏడుగురు ఎంపికయ్యారు.వారిలో కేతేశ్వర్,చరణ్,రామ్ చరణ్,జస్వంత్,గగన్,రాకీ,చైతన్య క్రీడాకారులు అండర్ 23 విభాగంలో ఉమ్మడి మహబూగర్ నగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఎంపికైన వారిని ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి తుది జట్టుఎంపిక చేస్తారని వారు తెలిపారు.ఎంపికైన తుది జట్టు సభ్యులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర.పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# గురుకుల సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థులను మరుగుదొడ్లు కడుక్కోమని చెప్పడం హేయమైన చర్య**

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాతుకుల శ్రీశైలం**

**సెక్రటరీ అలుగు వర్షిని దిష్టిబొమ్మ దహనం**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ పిల్లల్ని మరుగుదొడ్లు కడుక్కోమని చెప్పడం హేయమైన చర్య అని అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మండిపడ్డారు. సోమవారం సెక్రెటరీ అలుగు వర్షిని దళిత మైనార్టీల పిల్లల వ్యతిరేకంగా చేసిన వాక్యాలకు తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, ఆమె దిష్టి బొమ్మను దహనం చేశారు. సెక్రటరీ అలుగు వర్షిని బాత్రూంలు కడిగే ఐఏఎస్ అయిందా అని వారు ప్రశ్నించారు. ఆమె వైఖరి అగ్రవర్ణాల బ్రాహ్మణ భావజాల ఆధిపత్య అహంకార పరికష్టకు వైఖరికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి ప్రకటనలు చేసిన సెక్రెటరీ వర్షిని పై ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం, ప్రభాకర్, ఆనంద్ తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల

**మాజీ వైస్ ఎంపీపీలు రామకృష్ణ యాదవ్, శ్రీనివాసరెడ్డి**

**గున్గల్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం**



**యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వంలో ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ యాదవ్, కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గున్గల్ లో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు పంచాయతీ కార్యదర్శి శోభారాణి, రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి ముగ్గులు పోసి నిర్మాణ పనుల్ని ప్రారంభించారు. రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన నిరుపేదలంతా ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. లబ్ధిదారులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ లక్ష్మణ్, కాశమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంకుంట నక్షబాట పునరుద్ధరణ

**తాహసిల్దార్ కారును అడ్డుకున్న వెంచర్ నిర్వాహకులు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 2:** శివ్వంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామ శివారులో ఉన్న వృంద వెంచర్ నిర్వాహకులతో కలిసి ఓ రైతు కరింకుంట నక్షబాటను కబ్జా చేశారని రైతుల విన్నపంతో సోమవారం రెవెన్యూ అధికారులు,స్థానిక తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో భూ సర్వే చేపట్టి నక్షబాటను పునరుద్దారించారు. అంతకుముందు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి,అందులో ఉన్న అక్రమ ప్రహరీ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సమయంలో వెంచర్ నిర్వాహకులు గేటు వద్ద తహసీల్దార్ కారు కు ట్రాక్టర్ ను అడ్డుపెట్టి అడ్డుకున్నారు. దీంతో రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి అసైన్డ్ భూమిలో ఉన్న వెంచర్ గేటును తొలగించామని తహసిల్దార్ తెలిపారు. ఈ సమయంలో తహసీల్దార్ కమలాద్రి వెంట ఆర్ఐ కిషన్,సర్వేయర్లు ఉన్నారు.

# యం.పి.మల్లు రవిని సన్మానించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, 02 జూన్ ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా నియమితులైన నాగర్ కర్నూల్ యం.పి. డాక్టర్.మల్లు రవి ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి లు సోమవారం ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రమణా రావు, మాజీ కౌన్సిలర్ లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర చైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే02:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రచైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శ%గ్వర్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర చైర్పర్సన్,.తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ శాఖ సేవలను గురించి ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక భూమిక పోషిస్తోంది. ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనది. పోలీస్ సిబ్బంది నిష్టతో క్రమశిక్షణతో సేవలందించాలి అని అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ న్యాయం సమానత్వం భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోంది. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో సేవలందిస్తూ ప్రజల అభిమానం పోలీస్ శాఖ పై మరింత పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ డీఎస్పీలు వెంకటేశ్వర్లు రమణారెడ్డి. డి సి ఆర్.బి శ్రీనివాసులు. ఏ ఆర్. ఆర్ఐలు కృష్ణయ్య. రవి. నాగేశ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**రైతులకు జొన్న, వరి విత్తనాల పంపిణీ**





**నాగర్ కర్నూల్ జూన్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** అచ్చంపేట నియోజకవర్గంలో రైతులకు కల్తీ విత్తనాల అమ్మితే చర్యలు తప్పవని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, రైతులకు విత్తనాలను పంపిణీ చేయాలన్న లక్ష్యంతో, తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రైతులకు జొన్న మరియు వరి ధాన్యం విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ విలేజ్ కి చెందిన ఇద్దరు రైతులకు మరియు జొన్న, వరి విత్తనాలను అందజేసి వారి నుండి నాణ్యమైన సిరి సంపద వచ్చిన తర్వాత ఇతర రైతులకు అందించాలని లక్ష్యంతో సీడ్ ఉత్పత్తి కేంద్రాలుగా రెవెన్యూ గ్రామాల తయారు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు కూడా దళారుల వద్ద నాణ్యతలేని విత్తనాలు తీసుకొని మోసపోవద్దని సూచించారు, రైతులకు కల్తీ సీడ్స్ అమ్మితే చర్యలు చెప్పవని ఎమ్మెల్యే వంశీకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ అధికారులు రైతులు ప్రజలు నాయకుడు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

# సీసీ కెమెరాల నిఘా నీడలో వింజపల్లి గ్రామం



**కోహెడ, జూన్ 02 (ప్రజా జ్యోతి):** "నేను సైతం, కమ్యూనిటీ" అనే కార్యక్రమం ద్వారా కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వింజపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సహకారంతో గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని గ్రామ పెద్దమ్మ గుడి మరియు గ్రామ ప్రవేశ/నిష్క్రమణ ప్రాంతాల్లో స్థాపించారు.

ఈ కార్యక్రమాన్ని కొహెడ ఎస్ఐ పుల్ల అభిలాష్ , గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ ,గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకం. ఇవి నేరాల నివారణలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. సీసీ కెమెరాలు ఉన్న గ్రామాల్లో నేరాలు చాలా మేరకు తగ్గాయి. చిన్న సంఘటనలు జరిగినా వీటి ద్వారా వెంటనే గుర్తించవచ్చు. గ్రామ ప్రజలు 24 గంటలు భద్రతతో జీవించేందుకు ఇవి తోడ్పడతాయి. అని పేర్కొన్నారు. అలాగే, ఇప్పటికీ సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు కూడా భద్రతా దృష్ట్యా ముందుకు వచ్చి పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. గ్రామంలో పోలీస్ శాఖ తరఫున అవసరమైన రక్షణ అంశాలపై గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలు %-% బెల్ట్ షాపులు, గుట్కా అమ్మకాలు, పేకాట లాంటి కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. సంబంధిత సమాచారం కోసం 8712667353 లేదా డయల్ 100 కి ఫోన్ చేయాలని సూచించారు. అటువంటి సమాచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెలంగాణ భవన్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొన్న తాహేర్ అలి

**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ విముక్తి కోసం అమరుల రక్తతర్పణ, ప్రజల పోరాటాల ఫలితంగానే ఏర్పాటు జరిగిందని బిఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఆజం అలి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ భవన్లో మాజీ హోం మంత్రి మహెమ్మూద్ అలీ కుమారుడు బిఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఆజం అలీ తో కలిసి పరిగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ పాల్గొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1969 ఉద్యమం మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగేంత వరకు ఎంతోమంది ఉద్యమకారులు అమరులయ్యారని గుర్తు చేశారు. 2001 నుండి కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ





ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఉద్యమ సంఘాలు, విద్యార్థులు జేఏసీగా పోరాటం చేసి తెలంగాణ సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు..



**నర్వ జూన్ 02 ప్రజా జ్యోతి :** రైతులకు సాగునీటితో పాటు వ్యవసాయం తదితర అవసరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి లు అన్నారు.

నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని రాంపూర్ గేటు లంకాల నందు కోయిల్ సాగర్ ఫేజ్ %-%1 పంపు హౌజ్ నుండి నీటిని సోమవారం ఇరువురు ఎమ్మెల్యేలు విడుదల చేశారు. అక్కడికి చేరుకున్న రైతులు గంగమ్మకు పూజలు నిర్వహించి జల హారతులు ఇచ్చారు. నీటిని వృధా చేయకుండా రైతులందరూ సక్రమంగా పంటలు పండించుకోవాలన్నారు. రైతులకు పంటలు బాగా పండితేనే దేశం బాగుపడుతుందని,రైతే రాజు అని ఎమ్మెల్యే లు అన్నారు. రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యమన్నారు.

నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలకు రైతులు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ,లిఫ్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలేనివి

### సూపరింటెండెంట్ ఆర్.రఘు



**నాగర్ కర్నూల్, జూన్ 02ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోసోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించినట్లు ప్రభుత్వ సాధరణ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. రఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే తెలంగాణ ఏర్పడిన తర్వాత వైద్య ఆరోగ్య సేవలు మెరుగ్గా ఈ ప్రాంతప్రజలకు అందుతున్నాయని,గతంలో కరోనా సమయంలో వైద్యులు,నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు అందించిన వైద్య సేవలు మరువలేనివని వారి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ సివిల్ సర్జన్ డాక్టర్. రవి శంకర్ నాయక్,ప్రొఫెసర్లు డాక్టర్ శేఖర్,డాక్టర్ సూర్యనారాయణ,ఆర్.ఏం.ఓ.వైద్యులు డాక్టర్ హనుమంతరావు,డాక్టర్ అజీమ్,డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రోహిత్,ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, హెడ్ నర్సులు,నర్సింగ్ ఆఫీసర్లు,ఆసుపత్రి మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ పలితాలలో రిషి విద్యార్థుల విజయకేతనం




**మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):** జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించి అధిక సంఖ్యలో ఐఐటి సీట్లు పొందుతున్నారని కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్, చీఫ్ అకాడమిక్ అడ్వైజర్ వెంకటయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్థాయి అత్యుత్తమ ర్యాంకులు అభితేజ 209, సుచిత్ర 726, భాను ప్రసాద్ 1169, విజయ్ కుమార్ 1621 ర్యాంకు, సాయి తేజశ్రీ 1664, ప్రణీత్ కుమార్ రెడ్డి 1692, రాథోడ్ రమేష్ 2321, వర్షిని 4454, మధు 7793 ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్, చీఫ్ అకాడమీక్ అడ్వైజర్ వెంకటయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, ఐఐటి డీన్ కళ్యాణ్ బాబు, అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపల్స్ ప్రసన్న కుమారి , వెంకట్ రమణ, రాఘవేంద్రరావు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి



**కొడంగల్ జూన్ 2 ప్రజా జ్యోతి న్యూస్ :** సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగృహంలో కోడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి , కడ అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావించారు. కార్యక్రమంలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , జాతీయ యువజన సంఘం కోఆర్డినేటర్ కృష్ణంరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ గురుకులంలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**కళాశాల ప్రిన్సిపల్ పి.శ్వేత**



**నాగర్ కర్నూల్, జూన్ 02ప్రజా జ్యోతి:** నాగర్కర్నూల్ జిల్లా బిజినపల్లిలోని గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో కొత్త విద్యా సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.శ్వేత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 1వ, తరగతిలో 30,2వ, తరగతిలో 3,5వ తరగతిలో 7 సీట్లు ఉన్నాయని, ఆసక్తి గలవారు ఆధార్ కార్డు,2 ఫొటోలతో నేరుగా పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు 63043 53881 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

# శిక్షణ ఫౌండేషన్ వేసవి శిబిరం ముగింపు సమావేశం



**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** శిక్షణ ఫౌండేషన్ మెంటార్ జి. రమేష్ పరిగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సయ్యద్ మల్కాపూర్ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వేసవి శిబిరం ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి స్వప్న పద్మ ఏఏపిసి చైర్మన్ రాధా విద్యార్థుల తల్లిదండ్రులు శిక్షణ ఫౌండేషన్ మెంటర్ జీ రమేష్ పాల్గొన్నారు. విజయలక్ష్మి మాట్లాడుతూ వేసవి శిబిరం వల్ల సమయం వృధా చేయకుండా విద్యార్థులు నేర్చుకోవడం జరిగిందని వేసవి శిబిరం నిర్వహించిన శిక్షణ ఫౌండేషన్ వారికి పాఠశాల తరఫున ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# టిల్ రోజ్ హైస్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని న్యూ ప్రేమ్ నగర్ లో గల లిటిల్ రోజ్ హైస్కూల్లో సోమ వారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరస్పాండెంట్ రామచందర్ జి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో అసువులు బాసిన ఉద్యమకారులను స్మరిస్తూ వారికి నివాళు లర్పించారు.

# స్వరాష్ట్ర సాధనే శ్వాసగా తెలంగాణ గడ్డపై పుట్టింది బీఆర్ఎస్

**తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ పార్టీనే రక్షణ కవచం**

**పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్!**

**తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన**

**కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం**

**బిఆర్ఎస్ భవన్ లో జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**





**హుస్నాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి):** 60 ఏండ్ల కల నిజమై, దశాబ్దాల ఆశయాలు, ఆశలు, ఆకాంక్షలు కలలు ఫలించిన సమయం 2014 జూన్ 2, అసాధ్యాలను సుసాధ్యం చేయడమే తెలంగాణ ధోరణి అని, అసంభవం అనుకున్న ఎన్నో కార్యాలను సంభవం చేసి చూపించిన తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారి, దశాబ్దాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా అనతికాలంలోనే అగ్రగామి తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ భవనంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు స్మృతిగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్థిత్వం బీఆర్ఎస్ పార్టీ అని, పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పొజిషన్లో ఉన్నా అపొజిషన్లో ఉన్నా మాకు తెలంగాణ, ఇండియానే ఫస్ట్ అని చెప్పారు. మీకు పరిపాలన రాదు అన్నోల్లతోనే మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుండు అనేలా కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. ఒక్కసారి ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆగిపోయినయ్ అని రైతుల వద్దకు వెళ్ళడానికి సమయం కాంగ్రెస్ నాయకులకు దొరకకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన మారిందని దుయ్యబట్టారు. అసమర్ధ పాలన, అడ్డగోలు అవినీతితో ఆర్థిక విధ్వంసం కాంగ్రెస్ హయాంలో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం మారిందని కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే యువ వికాసానికి సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. యువ వికాసం ఎంపిక పారదర్శకంగా జరగడంలేదని అందులో చాలా లోటుపాట్లు ఉన్నాయని అర్హులకు రాకుండా కేవలం కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే లబ్ధిదారులు ఉన్నారని దాని చిట్టాను బయటపెడతామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఊపిరి పోశాయి. నాడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం



**మహబూబ్ నగర్ జూన్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన 23 ఐఐటీల్లో బీటెక్ మరియు బిఎస్ కోర్సులలో ప్రవేశాల కోసం మే 18 వ తేదీన నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన విద్యార్థిని అశ్విని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి 2610 ర్యాంక్ సాధించినదని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితం రాబట్టడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటి అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి అధ్యాపకులు యాకూబ్, గోవిందరాజులు, సందీప్, మహేష్ గౌడ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఐజి కార్యాలయం, జోన్ 7, జోగులాంబ

**18 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 2:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 18 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ హెచ్ సి గా పదోన్నతి ఉత్తర్వులు జారీ చేసిన జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్. అనంతరం వారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన పోలీసు సిబ్బందిని డిఐజి స్వయంగా అభినందించి భవిష్యత్తులో మరింత ఉత్తమంగా సేవలందించాలని ఆయన తెలిపారు.

# సకల జనుల సామాజిక తెలంగాణ రావాలి





**తొగుట జూన్02( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొగుట మండలం లోని అన్ని గ్రామాల్లో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. వెంకట్రావుపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాలంకరణ చేశారు. జెండాను ఆవిష్కరించారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు తోటే దేశాభివృద్ధి సాధ్యమని, వెనుకబడిన ప్రాంత ప్రజల ఆశలను ,ఆకాంక్షలను ఉన్నత ప్రమాణాలు కలిగిన ప్రాంతం వారు అణచివేసే అవకాశం ఉందని రాష్ట్రాల ఏర్పాటు పార్లమెంట్ పరిధిలోనే ఉండాలని ఆర్టికల్ మూడును బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో చేర్చడం ఆయనకున్న దార్శనికత ముందు చూపుకు నిదర్శనమనీ కొనియాడారు. తొలిదశ మలిదశ ఉద్యమాల్లో తెలంగాణ కోసం పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ,కాళోజీ నారాయణ రావు, బెల్లి లలితక్క,గద్దర్,గూడ అంజన్న,తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలి దశ ఉద్యమం లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసిన శ్రీకాంతాచారి , యాదిరెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య మొదలైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ,భౌగోళిక తెలంగాణ ఏర్పడ్డది కానీ సకల జనుల తెలంగాణ రాలేదని,బహుజన తెలంగాణ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని యూత్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమం లో ,యూత్ సభ్యులు,అధికారులు. అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు నాయకులు ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ**

**ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి**

**ఆహూతులను ఎంతగానో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



నాగర్ కర్నూల్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను వేల కట్ట లేమని , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హాజరైయ్యారు.జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు పూల మొక్కలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛంతో శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జిల్లా ప్రజలకు శు భాకాంక్షలను ఈ చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. కాగా నైరుతి రుతుపవనాలు 15 రోజులు ముందుగానే రావడంతో వర్షాలు జిల్లాలో సమృద్ధిగా కురుస్తున్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకొని జిల్లాలో రైతులు త్వరగా పంట సాగు చేయాలని సూచించారు. ప్రసంగం అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి కోసం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ముక్తేశ్వరం గ్రామానికి చెందిన తెలంగాణ అమరుడు మహేష్ కోడలు ఈశ్వరమ్మ, ఉప్పునుంతల గ్రామానికి చెందిన తెలంగాణ అమరుడు బాలరాజ్ భార్య అలివేలు లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లతో కలిసి అమరుల కుటుంబాలను శాలువాతో ముఖ్యఅతిథి చిన్నారెడ్డి సన్మానించి, వారిని ఆప్యాయంగా పలకరించి బాగోగులను తెలుసుకున్నారు.పలువురు రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలను అందజేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా పెరేడ్ మైదానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే సాయి లహరి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చుట్టూ చుట్టూ చుక్కల జూడు చుక్కల నడుమ వీరుల జూడు అనే గీతానికి విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. నట్వర్ నృత్య మరియు సంగీత కళాక్షేత్రం కొల్లాపూర్ వారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల చిన్నారులు అదివో అల్లదివో శ్రీహరి వాసము అన్నమయ్య కీర్తన గీతానికి చిన్నారులు ఆహార్యంతో ప్రదర్శించిన నృత్యం ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రేలారే రేలారే నీళ్ళల్లో నిప్పల్లే అనే గీతానికి తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ సాంస్కృతిక నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాన్ని ముఖ్యఅతిథి జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు అభినందిస్తు ప్రశంసాపత్రాలను అందజేశారు.

**సంక్షేమ శాఖ స్టాళ్లను పరిశీలించిన జి చిన్నా రెడ్డి:**

వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖలకు సంబంధించిన స్టాళ్లను ముఖ్య అతిథి, జి చిన్నారెడ్డి ఎమ్మెల్యే, రాజేష్ రెడ్డి అధికారులు సందర్శించి అమలు చేస్తున్న పథకాల వివరాలను ఉన్నత అధికారులతో అడిగి తెలుసుకున్నారు ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భూ భారతి గ్రామసభలు

**తహశీల్దారు నిర్మల**



జగదేవపూర్: జూన్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతిలో భూ సమస్యల పరిష్కారం కొరకు మీయొక్క గ్రామంలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతున్న అని జగదేవపూర్ తహశీల్దారు నిర్మల తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము భూ భారతి 2025 చట్టంలో భాగంగా భూ సమస్యల పరిష్కారం కొరకు మీ యొక్క గ్రామం నందు గ్రామ గ్రామసభ నిర్వహించబడును కావున గ్రామ పెద్దలు మరియు రైతులు ఇట్టి సభలో పాల్గొని భూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభలు విజయవంతం చేయగలరని తెలిపారు. 3 వ తేదీన అలి రాజంపేట , కొండాపూర్,4 నిర్మల్ నగర్, వట్టిపల్లి, 5 అనంతసాగర్, పీర్లపల్లి, 6 బస్వాపూర్, ఇటిక్యాల,9 చాట్లపల్లి, కొత్తపేట్, 10 ధర్మారం, లింగారెడ్డిపల్లి,11 దౌలాపూర్, తిమ్మాపూర్,12 గొల్లపల్లి, వెంకటాపూర్ బిజి 13 తీగుల్ నర్సాపూర్, మునిగడప, గోపాల్పూర్ 16 అంతాయ గుడా,17 జంగం రెడ్డిపల్లి, మందాపూర్, 18 పలుగు గడ్డ, జగదేవపూర్, 19 తిగుల్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అభ్యుదయ రైతులకు మూల విత్తనం కిట్ల పంపిణీ

**ఏఓ వసంతరావు**



జగదేవపూర్: జూన్ 02(ప్రజాజ్యోతి): వాన కాలానికి మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన మూల విత్తనాల కిట్లను మంగళవారం జగదేవపూర్ రైతు వేదిక నందు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. మండలం లో 18 రెవిన్యూ గ్రామాలకు 36 మంది రైతులకు వరి %ఔ+ూ% 44 (సిద్ది) రకం 10 %న్ర్మ% ల కిట్లు, 18 మంది రైతులకు పెసర %వీ++% 385 రకం 3 %న్ర్మ% ల కిట్లను ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు చేతుల మీదుగా అందజేస్తామన్నారు. ఈ మూల విత్తనాలను ఒక్కో రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంపిణీ చేస్తామన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అభ్యుదయ రైతులు జగదేవ్పూర్ వేదిక నందు రేపు ఉదయం 10 గం. హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



కొల్చారం( ప్రజాజ్యోతి) జూన్ 02: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీస్ ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా కార్యాలయం వద్ద జెండాను ఎగరవేశారు,మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, మండల విద్యాధికారి సత్యనారాయణ,వారి కార్యలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఐ కేపీ వద్ద సమాఖ్య అధ్యక్షురాలు, రైతువేదిక వద్ద ఏఈవో, గ్రామ పంచాయతీ కార్యాలయాల లో సంబంధిత కార్యదర్శులు జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలలో డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్,ఆర్ ఐ ప్రభాకర్,ఏపీఎం సుశీల్య, సిబ్బంది జీవన్, రాకేష్, సాయి కుమార్, సంపత్, రాజశేఖర్,కార్యదర్శి అంజయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

**చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ**

**శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఆర్డీవో ఎమ్మార్వో**





చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ అన్నారు. చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ ఎమ్మార్వో కృష్ణయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు వేణు మాధవన్ శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతనను అలవర్చుకోవాలన్నారు. గ్రామంలో హనుమాన్ దేవాలయ నిర్మాణం చేపడుతున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అద్భుత విజయం

**శేరిలింగంపల్లి,జూన్ 02 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్కు చెందిన రెసోనెన్స్ విద్యార్థి పల్లా శివ సంకేత్ రెడ్డి, ఐ ఐ టి ఫౌండేషన్ లేకుండానే ఆల్ ఇండియా ర్యాంక్ 102 సాధించి చారిత్రాత్మక ఘనత సృష్టించార రెసోనెన్స్ హైదరాబాద్కు చెందిన విద్యార్థి, పల్లా శివ సంకేత్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్షలో ఎటువంటి ఐఐటి ఫౌండేషన్ లేకుండా ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరీలో 102వ ర్యాంక్ సాధించడం ఒక చారిత్రాత్మక ఘనత.తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి,ఈ స్థాయిలో ర్యాంక్ సాధించడం రెసోనెన్స్ హైదరాబాద్ కు ఒక కొత్త మైలురాయిగా భావిస్తున్నాము.మొత్తం ఫలితాలు హైదరాబాద్లోని వివిధ రెసోనెన్స్ క్యాంపస్ల నుండి 170కుపైగా విద్యార్థులు, దేశంలోని ప్రముఖ ఐఐటి లలో ప్రవేశం పొందనున్నారు.ఈ సంవత్సరం హైదరాబాద్లోని ప్రతి రెసోనెన్స్ క్యాంపస్ నుండి విద్యార్థులు ఐఐటి ల్లోకి ప్రవేశం పొందనున్నారు. ఒక సాధారణ విద్యార్థి అసాధారణమైన ర్యాంక్ సాధించడాన్ని చూడటం,మన విద్యార్థులకి నిజంగా ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది,అని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల డైరెక్టర్ పూర్ణచంద్రరావు నాగ్రా అన్నారు.సరైన మార్గదర్శనం, దృఢ సంకల్పం,నిరంతర శ్రమ ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని,టాప్ ర్యాంకులు షార్ట్కట్స్తో కాదు నమ్మకం, స్థిరత, మరియు శ్రద్ధతోనే సాధించవచ్చు అని శివ సంకేత నిరూపించాడు.సోమవారం




రేసోనన్స్ హైదరాబాద్ ఒక ట్రెండ్సెటర్గా నిలిచిందని, ఈ విజయం మన విద్యార్థుల కృషికి, అధ్యాపకుల నిబద్ధతకు మరియు తల్లిదండ్రుల అపారమైన మద్దతుకు నిలువెత్తు ఉదాహరణ.అని ఆయన పేర్కొన్నారు.రెసోనెన్స్ జాతీయ స్థాయి విద్యాసంస్థగా 2001లో రాజస్థాన్ రాష్ట్రంలోని కోటాలో ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థి ఐనా రేసోనన్స్ ఆర్.కే. వర్మ ఆధ్వర్యంలో స్థాపించబడింది. గత రెండు దశాబ్దాలలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఎదిగి దేశవ్యాప్తంగా 87 నగరాల్లో 150కిపైగా కాలేజీలను ఏర్పాటు చేసింది. పూర్ణచందర్రావు నాగ్రా నాయకత్వంలో ప్రారంభమైన రేసోనన్స్ హైదరాబాద్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులకు ఉన్నత శిక్షణతో పాటు 80%కి పైగా విజయాలను సాధిస్తూ విద్యా రంగానికి ప్రాతినిధ్యంగా మారింది అని అన్నారు.

## మండలంలోని అన్ని పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**వర్గల్ జూన్ 02 (ప్రజాజ్యోతి):** వర్గల్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం కార్యాలయంలో 2025 26 సంవత్సరానికి గాను పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కే సునీత గారు మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ పాఠ్య పుస్తకాలు పాఠశాల పున ప్రారంభం జూన్ 12వ తేదీన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి రమేష్ గారు, సుధారాణి గారు, ఉపాధ్యాయులు చంద్ర రెడ్డి గారు రెడ్డిగారు , మల్లేశం గారు , వెంకట్ రెడ్డి గారు ఎమ్మార్సీ సిబ్బంది ఈ నవీన్, కరుణాకర్, కుమార్, జనార్ధన్, భూపాల్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గోవులకు ఎలాంటి లోటు ఉండకూడదు



**వర్గల్జూన్ 02 (ప్రజాజ్యోతి):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, నాచారం గుట్ట, వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా. శ్రీయుత కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ, హైదరాబాద్ వారి ఉత్తర్వులను అనుసరించి, నేడు సదరు దేవస్థానమునకు సంబంధించిన గోశాల ను గోపాలమిత్ర వెటర్నటి సహాయకునితో సందర్శించి, అందులో ఉన్న 26 గోవులను పరీక్షించడం జరిగినది గోశాల నందు పనిచేయుచున్న గోపాలకునకు వివిధ ఆదేశాలు జారీ చేయడం జరిగినది 1. గోశాల ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం 2. సమయానుసారంగా గోవులకు దాన, గడ్డి వేయుట త్రాగునీటి సమస్య లేకుండా చేయటం 3. ఎప్పటికప్పుడు గోపాలమిత్ర వారిని పిలిపించి మందులు మొదలగునవి ఇప్పించుట 4. ఆవులను, లేగ దూడలను మరియు కోడెలను వేరువేరుగా పెట్టుకొనుటకు ఆదేశించినైనది.

## మోత్కూర్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**దోమ జూన్ 02 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామస్తులు ఘనంగా తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక ను జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయం,రైతువేదిక,పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి,ఏఈఓ,పాఠశాల అధ్యాపక బృందం మరియు మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆనంద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘువేందర్ రెడ్డి,చంద్రకాంత్,రాఘువేందర్,ఎడ్ల రాములు,ఎర్ర ఇస్వయ్య,కైసర్,బోయిని కిరణ్,శంకర్,లక్ష్మణ్ మరియు పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్నలను కోల్పోయిన పిల్లలు

### అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు..



**గజ్వేల్ జూన్ 02 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సంవత్సరం క్రితం వారి భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు కొడుకులు అనాథలైనారు. మొదటి కొడుకు( 9) , రెండవ కొడుకు (6) ,వీరిది నిరుపేద కుటుంబంకాగా మారింది.రెక్క ఆడితే గాని పూట గడవని పరిస్థితి వారిది. భార్యను మర్చిపోలేని భర్త సంవత్సరం నుండి భార్య జ్ఞాపకలతోనే గడుపుతూ వారి పిల్లలు పోషించుకుంటూ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. తండ్రిని ఎలాగైనా బతికించుకోవాలని చూసిన పిల్లలు పేదరికం వెంటాడడంతో తండ్రికి మెరుగైన వైద్యం చేపించలేకపోయామని తండ్రి మీద పడి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి తండ్రి లేని పిల్లల దుఃఖాన్ని చూస్తూ ఈ కష్టం పరాయి వారికి కూడా రాకూడదని గ్రామంలోని ప్రజలు పిల్లల బాధను చూసి శోకసముద్రంలో మునిగిపోయారు. తండ్రి మృతి చెందిన పిల్లలకు సహాయం చేయడానికి గ్రామంలోని ప్రజలు, గ్రామ పెద్దమనుషులు, నాయకులు, యూత్ సంఘాలు ఎవరికి ఎంత తోచితే అంత డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ డబ్బులతో వారి తండ్రి అంతక్రియలకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎవరైనా ఈ పిల్లలకు ఆర్థిక సహాయం చేసి పిల్లల్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు






**కొడంగల్ జూన్ 0 2 ప్రజా జ్యోతి న్యూస్ :** సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఉమ్మడి కోడంగల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కడ కార్యాలయం లో కోడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫీసర్ వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి విజయకుమార్ జాతీయ పతాకాన్ని గావించారు, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో విజయలక్ష్మి , మార్కెట్ యార్డ్ లో చైర్మన్ అంబయ్య గౌడ్ పురపాలక కార్యాలయంలో కమిషనర్ బలరాం నాయక్ , పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , మరియు వ్యవసాయ శాఖ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం, మద్య నిషేధిత శాఖ కార్యాలయం , ఎస్ టి ఓ కార్యాలయం , విద్యాశాఖ కార్యాలయం ఐసిడిఎస్ కార్యాలయం ల తో పాటు తదితర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు%జ% వారికి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ సహకరించారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 02 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ మహిళా మండలిలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతుందన్నారు.





మున్సిపాలిటీ అభివృద్ధిలో వందరోజుల లో చేయవలసిన ప్రణాళికలను రూపొందించి దానిలో భాగంగా అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన పారిశుద్ధ సేవలు మున్సిపాలిటీ ప్రజలకు అందించాలన్నారు. మహిళా సంఘం సభ్యులతో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పట్టణంలో మౌలిక వస్తువుల కల్పన, ఆర్థిక అభివృద్ధి, వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ వందరోజుల లో చేయవలసిన ప్రణాళికలను సిద్ధం చేసి పనులు పూర్తి చేస్తే అభివృద్ధిలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా పారిశుద్ధంపై దృష్టి సారించాలన్నారు మున్సిపాలిటీలో ఎక్కడ కూడా చెత్త కనిపియ్యకుండా చూడాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, అనిల్ కుమార్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్, ఆయిల్ కుమార్, అజయ్, జహంగీర్ ఖాన్, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న నెహ్రూ నాయక్



**తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ డివిజన్ ఖజానా శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అకౌంటెంట్ నెహ్రూ నాయక్ కు ఉత్తమ ఉద్యోగ అవార్డు లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లు ఉత్తమ ఉద్యోగ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తాండూర్ సబ్ ట్రెజరీ ఎస్ టి వో వెంకట రమణ మాట్లాడుతూ తాండూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సహ ఉద్యోగి జూనియర్ అకౌంటెంట్ నెహ్రూ నాయక్ ఉత్తమ ఉద్యోగ అవార్డు రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 2:** జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై పార్టీ కార్యాలాలపై మండల కేంద్రాల్లోని గ్రామాల్లోని సోమవారం నాడు ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులుహాజూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇండ్లు సెకండ్ ఫేజ్‌హాలో ఎంపికైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి.100 రోజుల కార్యాచరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రివర్యులు సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి. జిల్లా ఎస్పీ డి.జానకి.దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. ఆయా శాఖల అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్గల్‌లో బొడ్రాయి పండుగలో పాల్గొన్న దుబ్బాక

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట జూన్02 (ప్రజా జ్యోతి ):** గ్రామ దేవతల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరుకున్నారు మండలంలోని కాన్గల్ లో జరుగుతున్న బొడ్రాయి పండుగలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి





వెంకటయ్య తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. గ్రామ దేవతల పండుగ, బొడ్రాయి పండుగ లతో గ్రామాల్లో ఐక్యమత్యత విలసిల్లుతుందన్నారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, నాయకులు ఎం చంద్రారెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, నర్సింలు, లక్ష్మారెడ్డి, శ్రీధర్, కనకయ్య, అంజి యాదవ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అంద చేసిన మంత్రి

**మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు రూ.లు ఆర్థిక సహాయం అందించనుంది. జిల్లాలో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గం, పరిగి నియోజకవర్గం లోని గండేడ్ మండలంలోని లబ్దిదారులకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 14 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పునాది వరకు నిర్మాణం చేసుకున్న 4 గురు లబ్దిదారులకు ఒక్కొకరికి లక్ష రూ. ల



చెక్కులను మంత్రి మంజూరు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏం ఎల్ ఏ లు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధు సూధన్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయి, ఎస్.పి డి.జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్ లు పాల్గొన్నారు.

## దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్‌గా గాంధారి నరేందర్ రెడ్డి



తొగుట జూన్02 (ప్రజా జ్యోతి): దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గా మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాంధారి నరేందర్ రెడ్డి ఆత్మ చైర్మన్ గా 25 మంది డైరెక్టర్ లతో నియామకం అయినట్లుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ పదవికి రావడానికి కృషి చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





మహబూబ్ నగర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మా రెడ్డి జాతీయ పతాకం ఎగురావేశారు. అంతకంటే ముందు అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, జడ్పీ మాజీవైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు మోహన్ బాబు, ఇక్బాల్, పాల సతీష్, అన్వార్, సుధాకర్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## గద్వాల నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.అలివేలు



గద్వాల జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): గద్వాల డివిజన్ నూతన ఆర్డీవో గా సోమవారం రోజున ఎల్.అలివేలు బాధ్యతలు స్వీకరించారు.గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గద్వాల డివిజన్ ఆర్డీవో పోస్టులో ప్రభుత్వం బదిలీపై ఆమెను నియమించడం జరిగినది. ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు నుండి ఆమె బాధ్యతలను స్వీకరించారు.ఇంతకు క్రితము వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవెన్యూ)ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు.

# తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

### ఉద్యమకారులను గుర్తించాలి

### ఉద్యమకారులకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



కోడంగల్ జూన్ 02 ప్రజా జ్యోతి న్యూస్: తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి అన్నారు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోడంగల్ లోని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులైన ఎరన్ పల్లి శ్రీనివాస్(తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు),డాక్టర్ వెంకటేశ్వర్లు(కొడంగల్),మధుసూదన్ రెడ్డి (రుద్రారం), ఉదివేశ్వరం మధు, బాలరాజ్ గౌడ్(ఎరన్ పల్లి) సముద్రమ్మ(పర్సాపూర్) వెంకటయ్య,రాములు(లక్ష్మి పల్లి) అశోక్ (ఇంధనూర్)లను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ సాధ్యమైందన్నారు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అనేక పోరాటాలు చేశారన్నారు,తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు,సబ్బండ వర్గాలు సమష్టిగా, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నాయని తెలిపారు,రాస్తారోకోలు, సకల జనుల సమ్మెలో ఉద్యో గుల పెన్‌డౌన్, విద్యార్థుల తరగతుల బహిష్కరణ, వంటావార్పు, కళాకారుల ఆటాపాటలతో దూందాంలు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిపారని కొనియాడారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి లాంటి ఉద్యమ కారులెందరో తమ ప్రాణాలను సైతం రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు,అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వార్థ రాజకీయ నాయకుల చేతుల్లో విలవిలలాడుతుందన్నారు,అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు, తెలంగాణ ఉద్యమకారులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఉదీమేశ్వరం మధు, రుద్రారం మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలన్నారు,తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షతో అనేకమంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చాలామంది ఉద్యమకారులకు గుర్తింపు రాలేదని కొంతమందికి మాత్రమే అక్కడక్కడ పదవులు ఇచ్చారన్నారు,ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులే ముందుండి కొట్లాడుతున్నారు కాబట్టిఇప్పటికైనా ఉద్యమకారులను రాష్ట్ర నాయకత్వం గుర్తించాలన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, డాక్టర్ నవాజ్,రఘునాథ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు బిచ్చిరెడ్డి,మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి దశ నుండి ఉద్యమం లో ముందుండి నడిపించిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ



గద్వాల జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ,మాజీ మంత్రివర్యులు,ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి దశ నుండి ఉద్యమంలో ముందుండి నడిపించిన త్యాగశీలి,తెలంగాణ బాపూజీ స్వర్గీయ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ని స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన కృషి సాధన అమోఘ్యం ఆనిర్వచనియం అని జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపాటి వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అక్కల రామా సాయి బాబా లు కొనియాడారు.అనంతరం మిఠాయిలను పంచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గురుకుల కాలేజీలో చదువుకొని నీటి పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన పట్టణ పద్మశాలి ఏలువరామస్వామి పుత్రుడు ఏరువా సంజయ్ ను కొండా లక్ష్మణ్ బాబూజీ గారి ప్రతిమ ముందు ఘనంగా సన్మానించినారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువరి సాయిబాబా,పుట్ట రఘు,కెంచే కృష్ణమూర్తి,ఏరువ రఘు,ఏరువ రామస్వామి,నీలి వెంకటస్వామి,చిలువేరు సురేష్, కాడిగ రాము,గద్దం శ్యామ్,తిరుమల సత్యనారాయ,బిజ్జ కృష్ణ ,బుధవార్పు భాస్కర్,కాలువ మురళిబాబు, ఏరువా రామాంజనేయులు,ఏరువ జనార్ధన్, సంబారి రాఘవేంద్ర, బీరువా సంజయ్,కాడిగ శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### కాన్గల్ గ్రామంలో బొడ్రాయి పండుగలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట జూన్02 (ప్రజా జ్యోతి ): గ్రామ దేవతల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి కోరుకున్నారు,మండల పరిధిలోని కాన్గల్ లొ జరుగుతున్న బొడ్రాయి పండగలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు,గ్రామ దేవతల పండుగ బొడ్రాయి పండుగ లతో గ్రామాల్లో ఐక్యమత్యత విలసిల్లుతు%శీ%దన్నారు,గ్రామ ప్రజలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో డప్పు చప్పులతో ఆయనను ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతనరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి,చిలువేరి రాంరెడ్డి,నాయకులు మహిపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,గంటరవి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగాలసాయి,సీనియర్ జర్నలిస్ట్ కృష్ణగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులందరూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

**క్రీడాకారులను అభినందిం చిన తాండూర్ ఎమ్మెల్యే**

**విజేతగా నిలిచిన పెద్దేముల్ జట్టు**

**రూ 50 వేల నగదు ట్రోఫీని అందజేసిన ఎమ్మెల్యే**




తాండూర్ జూన్ 2(ప్రజా జ్యోతి): వికరబ జిల్లా తాండూర్ మండలం చెంగోలు గ్రామ సమీపంలో నిర్వహించిన బియ్యంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో తలపడనున్న పెద్దేముల్ క్రికెట్ జట్టు, తాండూరు మండలం గుంతబాస్పల్లి క్రికెట్ జట్ల ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో బీఎంర్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన పెద్దేముల్ జట్టుకు డిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా రూ 50వేల నగదు బహుమతితో పాటు ట్రోఫి ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన తాండూర్ మండలం గుంతబాస్పల్లి జట్టుకు స్థానిక నాయకులతో కలిసి రూ 30వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా సాగిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో భాగస్వాములైన ప్రతి క్రీడాకారుడు కూడా ఒక లక్ష్యంతో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, గౌడి రాములు వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు దళితులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్**

**పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డికి వినతి**



యాచారం, జూన్ 02 (ప్రజాజ్యోతి): మంతన్ గౌరెల్లి లో 2023లో వడగళ్ల వానతో ధ్వంసమైన రేకుల ఇళ్ల కుటుంబాలకు రాజకీయ ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్, మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ తావునాయక్ మాట్లాడారు. వడగళ్ల వానకు దాదాపు 450 ఇండ్లు ధ్వంసం అయ్యాయని అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆర్డీవో, ఎంపీడీవో, ఎమ్మార్వో గ్రామంలో పర్యటించి ఇల్లు మంజూరు చేస్తామని ఏ ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో మల్రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని నచ్చిన 36 మందికి ఇళ్లు ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. అధికారులు పూర్తి విచారణ చేసి ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తిరంగా యాత్రను జయప్రదం చేద్దాం

**చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి): చేవెళ్లలో నిర్వహించే తిరంగా యాత్రను జయప్రదం చేయాలని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. మనం సైతం దేశం కోసం అనే నినాదంతో ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు ప్రశంసలు తెలుపుతుంది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు దేశానికి అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యతను చాటడానికి పార్టీలకతీతంగా చేవెళ్లలో 3 వ తేదీన సాయంత్రం 4 గంటలకు కెవిఆర్ గ్రౌండ్ నుంచి చేవెళ్ల బస్



స్టేషన్ వరకు జరిగే తిరంగా యాత్రలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కంజర్ల ప్రకాష్, పాల్గొంటారని తెలిపారు. దేశం కోసం సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ జాతీయ జెండాను పట్టుకొని దేశంపై ప్రేమ చాటుతూ ప్రతి ఒక్కరూ యాత్ర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నర్వ జూన్ 02 ప్రజా జ్యోతి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం నర్వ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టి శ్రీనివాసులు,తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ మల్లా రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కుర్మయ్య పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిఒ రాఘవేంద్ర,జూనియర్ అసిస్టెంట్ బాలాజీ,వెలుగు,ఉపాది హామీ కార్యాలయ సిబ్బంది,కార్యదర్శి రాజబాబు, కంప్యూటర్ ఆపరేటర్ లు శివరంజని,శ్రీకాంత్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్, జూన్ 02ప్రజా జ్యోతి: తిమ్మాజిపేట మండలం మరికల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదలను స్వీకరించారు.ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పెద్ద నాగిరెడ్డి బిఆర్ఎస్‌లో చేరిక



నర్వ జూన్ 02 ప్రజా జ్యోతి : నర్వ మండలంలోని జక్కన్న పల్లి గ్రామ పంచాయతీకి చెం దిన మాజీ సర్పంచ్ పెద్ద నాగిరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ ని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.సోమవారం తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం

పుచ్చుకున్నారు.పార్టీ మండల అధ్యక్షుడు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అతి త్వరలో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఆయన అనుచరులతో భారీ ఎత్తున చేరిక ఉంటుందని నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్వ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎం లక్ష్మన్న,మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు డి శంకర్ తదితరులు ఉన్నారు.

## షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):** షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన హెూప్ ఫౌండేషన్ చైర్మన్ చేసిన కొండ విజయ్ కుమార్. చందానగర్ డివిజన్ పరిధిలోని తారానగర్ స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంఖుస్థాపన పనులు ప్రారంభం అయ్యాయి.స్మశాన వాటికలో దింపుడు కెల్లం నిర్వహించే ప్రాంతంలో షెడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న స్థానికులు కొండ విజయ్,మారం వేంకట్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి లు రూ 1,20,000 లక్షలతో షెడ్డు నిర్మాణ చేపట్టడం కోసం ముందుకు రావడం జరిగింది.ఇట్టి నిర్మాణ పనులను సోమవారం చందానగర్ డివిజన్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఓర్సు వేంకటేశ్వర్లు, నరేందర్ భల్లా శాంతి భూషణ్ రెడ్డి, మల్లేశ్ యాదవ్,సందీప్ గుప్తా, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి,రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి - రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి:

**తాసిల్దార్ బి విజయకుమార్:**



SCHEDULE OF BHU BHARATHI REVENUE SADASSULU KODANGAL MANDAL

| Sl No | Date | Name of the Village | Team | Venue | Timings |
|---|---|---|---|---|---|
| 1 | 03.06.2025 | Angadi Raichur | I | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 2 | 03.06.2025 | Annaram | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 3 | 04.06.2025 | Tekulkode | I | Rythu Vedika, Tekulkode | 09.00 AM to 04.00 PM |
| 4 | 04.06.2025 | Upperpally | II | CUPS School | 09.00 AM to 04.00 PM |
| 5 | 05.06.2025 | Rudraram | I | Rythu Vedika Rudraram | 09.00 AM to 04.00 PM |
| 6 | 05.06.2025 | Nagaram | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 7 | 06.06.2025 | Appaipally | I | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 8 | 06.06.2025 | Udimeshwaram | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 9 | 09.06.2025 | Indanoor | I | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 10 | 09.06.2025 | Kasturpally | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 11 | 10.06.2025 | Ravulapally | I | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 12 | 10.06.2025 | Pedda Nandigama | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 13 | 11.06.2025 | Pyalamaddi | I | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 14 | 11.06.2025 | Chinna Nandigama | II | Grama Panchayath Office | 09.00 AM to 04.00 PM |
| 15 | 12.06.2025 | Chitlapally | I | Rythu Vedika, Chitlapally | 09.00 AM to 04.00 PM |
| 16 | 12.06.2025 | Gandlepally | II | Rythu Vedika, Tekulkode | 09.00 AM to 04.00 PM |
| 17 | 13.06.2025 | Kodangal | I | Tahsildar Office, Kodangal | 09.00 AM to 04.00 PM |
| 18 | 13.06.2025 | Parsapur | II | Rythu Vedika, Parsapur | 09.00 AM to 04.00 PM |

**కొడంగల్ జూన్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**మండల పరిధి లో గల ప్రజలకు, రైతులకు మరియు రైతు సంఘాలకు కొడంగల్ తాసిల్దార్ బి విజయకుమార్ తెలియజేయునది ఏమనగా జిల్లా కలెక్టర్, వికారాబాద్ వారి ఆదేశాల మేరకు తేదీ 03.06.2025 (మంగళ వారం ) నుండి 13.06.2025(శుక్ర వారం) వరకు మన కొడంగల్ మండల పరిధి లో గల ( 18 ) రెవెన్యూ గ్రామాలలో పై పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అయ రెవెన్యూ గ్రామాలలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం / రైతు వేదిక ల దగ్గర లి"భూ భారతి- రెవెన్యూ సదస్సులు" నిర్వహించుట కోరకై ఆదేశించనైనది. కావున,ఇట్టి సదస్సులో రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారానికి నూతన భూ భారతి చట్టం) -2025 ప్రకారం పరిష్కరించుట కొరకై మీ మి గ్రామాల కు రావడం జరుగుతుంది. భూ భారతి రెవెన్యూ సదస్సులలోలి గ్రామ రైతులు, ప్రజలు పాల్గొని తమ కు గల భూమి సమస్యలు పరిష్కరించు కోవాలని తెలుపుతూ దరఖాస్తు చేయు రైతులు ఈ క్రింది డాకుమెంట్స్ పాత పాస్ పుస్తకం జిరాక్స్, కొత్త పాస్ పుస్తకం , రిజిస్టర్ దస్తావేజులు, ఆధార్ జిరాక్స్ మరియు సంబంధిత డాక్యుమెంట్ ల జిరాక్స్ లు, జతచేయాల్సినదిగా తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా అండర్ 19 వన్డే క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన:జిల్లా ఎస్పీ.**







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే02:**విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ అన్నారు.మహబూబ్నగర్ డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీలను, అంతర్ జిల్లా అండర్ 19 వన్డే మ్యాచ్ లో నాగర్ కర్నూల్ మరియు నారాయణపేట జట్లు పాల్గొనగా సోమవారం ఉదయం జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ గారు మినీ స్టేడియం గ్రౌండ్లో ప్రారంభించి, కొంతసేపు క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శరీర దారుఢ్యాన్ని పెంచడానికి మరియు ప్రాంతాల మధ్య సమన్వయం కొరకు స్నేహభావం పెంపొందించేందుకు ఉపయోగ పడతాయన్నారు. జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్ పాల్గొని నారాయణపేటలో ఈ సెలక్షన్ పోటీలు నిర్వహించడానికి సహకరించిన ఎండీసీఏ కార్యదర్శి రాజశేఖర్ గారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు మరియు ట్రైనీ ఎస్ఐ రేవతి, %ఞూ%వెంకటేష్ శెట్టి మరియు పరిశీలకులు మహమ్మద్ మక్తర్ అలీ ,కోచ్ రమణ, సేవా భారతి శ్రీనివాస్ గౌడ్, కోచ్ అజయ్ కుమార్ ,చెన్నారెడ్డి, కోటి రవి ,అత్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా స్థాయి లో ఎంపిక చేస్తారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు**

**బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులువనిపల్లి శ్రీనివాసరెడ్డి**

**కొప్పుల నర్సింహ్మా రెడ్డి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి 2.జూన్.** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు మరియు ఆనాడు పార్లమెంట్ లో ప్రత్యేక రాష్ట్రం కోసం గలమెత్తిన సుష్మ స్వరాజ్ కి నివాళు లు అర్పించడం జరిగిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మ బలిదానాల పునాదుల మీద ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, ఎవరు కూడా సంతృప్తిగా లేరని అన్నారు.

భారతీయ జనతా పార్టీ ఎటువంటి ఘర్షణలకు దారి తీయకుండా మూడు ప్రత్యేక రాష్ట్రాలు ఇచ్చిందని అట్టి రాష్ట్రాలు సస్యశ్యామలంగా పాలన కొనసాగిస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**తహసిల్దార్. కే. శివ శ్రీనివాస్.**

**కల్హే ర్. 2.జూన్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.కల్హే ర్ తహసిల్దార్ కే శివ శ్రీనివాస మాట్లాడుతూ రాష్ట్రానికి అమరవీరుల త్యాగ ఫలితం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారు చేసిన త్యాగం లను గురించి తమ పిల్లలకు తెలియ చేయగలరని సంయుక్త రాష్ట్రం నుంచి విడిపోయి మంచి అభివృద్ధి కొరకు కృషి ఫలితాలు రాబట్టడానికి నిరంతరం యువకులు కృషి చేయాలని యువకులతో కోరారు..

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో. ఎంపీడీవో శరత్ బాబు. గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి.. . కల్హే ర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం జండా వందనాన్ని ఎగురవేసి అమరవీరులైన తెలంగాణ వీరులకు వందనం రాష్ట్ర అవతరణ కొరకు పోలీసు శాఖ నుంచి చాలామంది తెలంగాణ కొరకు బలిదానం ఇచ్చిన వారున్నారని వారికి జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని తెలిపారు... కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సోనికో డాక్టర్ అనిల్ రెడ్డి.

స్థానిక మెడికల్ ఆఫీస్ జెబా. తమ సిబ్బందితో కలిసి కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరించి తమ సిబ్బందితో అమరవీరుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించి వారి యొక్క త్యాగఫలమే తెలంగాణ అని స్మరించుకున్నారు. మండలంలోని కృష్ణాపూర్. మార్డి. బిబిపేట మాసానపల్లి మహాదేవపల్లి దేవునిపల్లి కేంద్రాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రజలు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు దర్పణం కళలు

## -అన్నమయ్య జయంతి వేడుకల్లో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, టిడిపి ఏపీ కార్యదర్శి బుల్లెట్ రమణ



హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు దర్పణం పట్టే కళల వికాసంతో సమాజ శ్రేయస్సు దోహద పడతుందని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ పిలుపునిచ్చారు. అన్నమయ్య జయంతి వేడుకల్లో భాగంగా జైజవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు నిర్వహించారు. వారు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. అన్నమయ్య జయంతి సందర్భంగా సంగీత, నృత్యోత్సవాల చేపట్టి కళాకారులను, గురువులను ప్రోత్సహిస్తున్న జై జవాన్, జై కిసాన్, జైకళాకార్ సంస్థ అధ్యక్షుడు కె.వెంకటరమణరావు అభినందనీయులని కొనియాడారు. కళలు, కళాకారులను ప్రోత్సహించి భావితరాలకు అందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతూ కళల వికాసానికి తోడ్పడాలని కోరారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు అన్నమయ్య సంకీర్తనలకు అద్భుతమైన నృత్యాభినయంతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. నాట్య కళాభివృద్ధికి నాట్య గురువులు జక్కెడి ప్రసన్న రెడ్డి, బి.నికిత,



అయితేపల్లి శ్వేత, రాచంరెడ్డి కీర్తి, ఎన్.ఛాయా చంద్రిక, సుధా కామేశ్వరి వేమూరి, గాజుల నర్మద, పెరిని రాజేందర్, వాణి చంద్ర, మల్లిపూడి మనిషా గుప్తా, కొండపల్లి నవ్య, బి.నిక్షిత లతో పాటు సంగీత గురువులు వెంకట ప్రమోద్ కుమార్, భవాని, కావురి నాగజ్యోతి, నెయవెల్లి విజయలక్ష్మి, నిమ్మగడ్డ కళ్యాణి, కొండపల్లి నవ్య, ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మునిరత్నం, ఇరముని శేఖర్, జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ సంస్థ ప్రతినిధులు లలిత కుమారి, వసుధ, మారుతీ వరుణ్, కళాకారులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర తెలంగాణ కల సాకారమైన శుభ దినం

## ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

## బారాసా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 02(ప్రజా జ్యోతి): దశాబ్దాల కల నెరవేరిన సందర్భంగా జరుపుకునే శుభ దినాన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలి లోని బిఆర్ఎస్ భవన్ (జిల్లా పార్టీ కార్యాలయం) లో పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల దశాబ్దాల స్వప్నమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తీసుకుని, అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన పోరాటయోధుడు, ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం స్వప్నం నిజమై నేటికి 11 సంవత్సరాలు ముగిసి 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ తరుణంలో పేదరికం లేని తెలంగాణ ఆవిష్కృతమై, ప్రజలందరు ఆనందకర జీవితం సాగించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# లాల్ సింగ్ తండాలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగి నేటికీ ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా రాష్ట్రంలో కరువయ్యాయని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియమకాలు అనే నినాదంతోటి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో విద్యార్థులకు నిత్య అవసరాలకు విద్య కరువైతుందని, కొన్ని ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ కూడా లేకపోవడం బాధాకరమైన విషయం చాలావరకు తండాలాలలో, గూడేలలో విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, పాములు, తేళ్లు పాఠశాలలో ఆవరణలో రావడం గమనార్ధం ఇది అంత చూస్తూ రాజకీయ నాయకులు ఓట్ల ప్రలోభేదం కోసం ప్రజలలో తిరుగుతున్నారు. పాలకులు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి సారించడం లేదని దీనిపై అధికారులు స్పందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఆస్మా, స్టాఫ్ టీచర్ చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి వరుణ్, మాజీ సర్పంచ్ బాబు, ఆశా వర్కర్ అంజమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపాల్ నాయక్, రాములు నాయక్, తండావాసులు సతీష్, శంకర్, రామచందర్ ,ఉమ్లా నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు



తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి :-తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని పలు కార్యాలయాల వద్ద సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ తార సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి సత్తార్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఎంపీడీవో విశ్వప్రసాద్, డీల్ పిఓ కార్యాలయం వద్ద ఇన్చార్జి డిఎల్పిఓ రతన్ సింగ్, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద యంఈఓ వెంకటయ్య గౌడ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద డి ఎ వో రవికుమార్, ఎస్ టి ఓ కార్యాలయం వద్ద ఎస్ టి ఓ వెంకటరమణ, వ్యవసాయ కార్యాలయం వద్ద యంఏవో కొమురయ్య, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఎసిడిపిఓ శ్రీలక్ష్మి, అలాగే పలు కార్యాలయం లేవద్దా సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# రాజేంద్రనగర్ కోర్టులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




రాజేంద్రనగర్, జూన్ 02 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని కోర్టులో న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ మెంబర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఆంజనేయులు హాజరు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనను ఎంతో మంది యువకులు తన ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అమరుల త్యాగాల ఫలితంతో రాష్ట్రంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా పరిపాలన కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషా పత్రుడు,

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాదగిరి, జనరల్ సెక్రెటరీ బందయ్య, జ్ఞానేశ్వర్ చారి, అనిత రవీందర్, మహేందర్ రెడ్డి, రమేష్, రవికాంత్ రెడ్డి, పెంటారెడ్డి, ప్రతాప్, శ్రీ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.